మరణించినవాళ్ళను బ్రతికించగలమా?

వైద్యసహాయంగాల్లు నురణించిన వాళ్ళను బ్రతికించ వీలవుతుందా? ఆరవై సంవత్సరాల క్రిందట ఇటువంటి ప్రశ్న అసంగతమనిపించేది. ఈ శతాబ్దం వచ్చేటప్పటికల్లా వైద్య విద్యా వేత్తలు దీనికి నిబ్బరంగా సమాధానాన్ని యివ్వగలిగిన స్థితికి వచ్చారు.

ఇరవయ్యో శతాబ్దారంభంలో సెర్గే బ్రయుఖోనెంకో అనే యువ వైద్య శాస్త్రజ్ఞుడు అప్పుడప్పుడే నెత్తురులోకి వివిధ ద్రవ్యాలను ఇంజెక్టు చేసి, మెదడు యొక్క తాత్కాలిక విధాన (థ్రోంబోసిస్యులేటింగ్ సిస్టమ్) ప్రతిక్రియలను పరిశీలించ మొదలుపెట్టాడు. కృత్రిమ రక్త ప్రసారాలకు సంబంధించిన పరిశీలనలలో ఆయన ఆసక్తి వహించాడు.

జటిలమైన మెదడు ఎట్లా పనిచేస్తుందో తెలుసుకొనడానికి దానిని ప్రత్యేకంగా పరిశీలించవలసివుంటుంది. మరి మెదడును నేరుగా పరిశీలించినప్పుడు ప్రాణం పోకుండా దానిని శాపాడవలసివస్తుంది. అందుచేత మస్తిష్కాన్ని మిక్కిలి సన్నని పనిచేయించడానికి గాను నెత్తురులోకి వివిధ ద్రవ్యాలను ఇంజెక్టు చెయ్యవలసివస్తుంది అంటే లేక పనిచేయబడిన మెదడుకు కృత్రిమ రక్త ప్రసరణను కల్పించాలి.

ద్వివిధ సమస్యలు

వాటి పరిష్కారము

కేంద్ర నాడీ మండలానికి కృత్రిమ రక్త ప్రసరణను కల్పించగలిగిన ఉపకరణమును కనిపెట్టినట్లు అప్పటిలో సర్వంగా చెప్పుకోగలిగిన దేశం ఒక్కటీగూడా లేదు. అటువంటి ఈ పరికరణము సృష్టించడమొక్కటే కాదు పనిచేయు నెత్తురు గడ్డకట్టి పోకుండా ఆపగలిగిన రసాయనాలు కూడా (యాంటీ కాగ్యులెంట్స్) ఆనాటికి కనుగొనబడలేదు అయినా బాహిర పరిస్థితుల ప్రభావ సోకినప్పుడు వెనువెంటనే రక్తం గడ్డకట్టి పోతుందన్నది లోకవిదితమైన విషయమే.

1924 లో సెర్గే బ్రయుఖోనెంకో, నెత్తురు గడ్డకట్టి పోకుండా ఆపగలిగిన కొన్ని రసాయనిక సమ్మిళిత ద్రవ్యాలను కనిపెట్టుటలో కృతకృత్యులు కాగలిగాడు. ఆ తర్వాత 1926 లో, ప్రపంచ మంతటిలో కీ మొట్ట మొదటి కృత్రిమ రక్త ప్రసారక సాధనం సృష్టింపబడ్డది. ఈ ఉపకరణాన్ని ఉపయోగించి, దాని సహాయంతో బ్రయుఖోనెంకో, పశువులకు తిరిగి రక్త ప్రసరణను కల్పించడానికి తగు ప్రయోగాలకు కొనసాగించాడు.

ప్రథమ ప్రయోగ ఫలితాలు

ఒక కుక్కలను దాని దేహమునుండి వేరుచేసి, కృత్రిమ రక్తప్రసరణను దానికి కల్పించి, అటువంటి ఆధారణ పద్ధతులలో దేహాన్ని కంతటికీ ప్రధానాంగమైన ఈ మెదడు, కేంద్రనాడీ మండలం వివిధంగా పనిచేయు చలగుతున్నదో యీ ప్రయోగం ద్వారా ప్రదర్శించబడ్డది. వైద్య సాహిత్యమైన స్థితిలో, పత్తుగుందుతో (ఎనస్థీషియా) స్పృహలేకుండానే ఆ కుక్కల వేరు చేయబడ్డాడు. వెంటనే కుక్క గళధమనిని, శిరోధమనులను, కృత్రిమ రక్త ప్రసారసాధనపు వాదయమునకు కల్ల రక్తమును తీసికొని పోవు (వీన్) నాళమునకు సుదర్శ రక్త నాళమునకు జత చేసి అతికించబడినవి. నిముషమాత్రమైనా శీతల్ల రక్త ప్రసారణను అవరోధం కలుగకుండా యీ పరికల్పన నెరవేర్చబడినది. కత్తులుందు గడల మొదలైనప్పటికంటే కుక్కయొక్క శిరస్సును 'వైతిన్యా' రాడడం మొదలైనది. దాని కిళ్ళు వెలుతురుకు ప్రతిచలించాయి. నోరు తెరుచుకున్నది. కళ్ళు మిణుకరించింది. పెదవులు చెమ్మగిలగాలే నాలుకతో నాలుక మొదలు పెట్టింది. ఆహారం పెడితే తిన్నది. కృత్రిమ రక్త ప్రసారంతో పరికరణాన్ని నిలిపివేయడంతోటే అప్పుడు అది మరణించింది.

ఈ ప్రయోగం అంతా వైఫల్యంవల్లగాక, రక్తస్థితిణతవల్ల స్వాసకోశం నిలచి, రక్తప్రసరణ స్తంభించిపోయి, మరణించిన మూషమీ ఆ తరువాతి, ధారాళాహికంగా జరుపబడిన అనేక ప్రయోగాలకు మేలుబాట అయినది. ఆ రకపు మరణాలలో కృత్రిమ రక్త ప్రసరణను కల్పించి, ప్రధానాంగాలను తిరిగి పనిచేయించవచ్చు. కాగా రోగికి తాత్కాలికంగా కృత్రిమ రక్త ప్రసరణను కల్పించి, తద్వారా రోగి బ్రతికించడానికి గుండెకు లేక హృదయానికి అవసరమైతే శస్త్ర చికిత్సను చెయ్యగలిగి రక్త నాళంలో ఏదైనా అడ్డుతగులుతున్నట్టయితే శస్త్రచికిత్సల్లో దానిని తొలగించవచ్చు. తేలికబద్ధమని, హృదయానికి ఎడమ వైపునున్న రక్తనాళాలు చెడిపోయినట్టయితే దానిని సరిచేయవచ్చు.

పై ప్రయోగాలను పునరుద్ధరించడానికి ప్రయోగాలు

ప్రయోగాన్నం కొనసాగబడిన జంతువులయొద్ద, రక్త ప్రసరణను పునరుద్ధరించే ప్రయోగాలు, మాస్కో శాస్త్ర విద్యా పరిశోధనాలయంలో 1935 లో ప్రారంభించబడ్డాయి. ఈ ప్రయోగాల ఫలితంగా రక్తస్థితణతల్లగానీ, శ్వాసావరోధంవల్లగానీ, విషం పెట్టబడినందువల్లగానీ ప్రధానావయవాలు స్తంభించి అంగ విచ్ఛిత్తికి గురికాకుండా మరణం సంభవించిన సందర్భాలలో కృత్రిమ రక్త ప్రసరణను కల్పించి వీలవుతుందని ధృవపడ్డది. పరిశోధకులు జంతువు మరణించిన తర్వాత ఎంతసేపటిలోగా దాని రక్తప్రసరణను, వైతన్యాన్ని పునరుద్ధరించదచ్చునన్న సమస్యను చర్చింపసాగారు. ప్రస్తుతమున్న సాంకేతిక సౌలభ్యాలనుబట్టి, ఈ ప్రయోగాలవల్ల మరణానంతరం 15 నుండి 20 నిముషాల కాలవ్యవధిలోగా తిరిగి జంతువును బ్రతికించవచ్చునని తేల్చారు. ఈ పరిస్థితులలో జంతువు, మూర్ఛపోయి తేరుకున్న వ్యక్తివలె సులభంగానే మామూలు పరిస్థితికి వచ్చి, తిరిగి తోటలోనగలుగుతుంది. ఈ ప్రయోగాలవల్ల తిరిగి బ్రతికించబడిన కుక్కకు దీర్ఘాయుర్దాయాన్ని పొందడమేగాక అది తల్లివారిగా బిడ్డలను కన్నాయి. ఆ కుక్కల చిత్తాన్వంతర జీవితంలో ఏవిధమైన అసహజ పరిణామాలూ కనుపించలేదు.

పార్శ్వ పద్ధతి

ఈ ప్రయోగాలు ఎట్లా జరుపబడ్డాయి? ఇంతకు పూర్వం కుక్కలను వేరుచేసి తిరిగిన ప్రయోగాల వంటివే ఇవి అయితే కుక్కలమీద ప్రయోగం జరుపబడినప్పుడు కృత్రిమ

ఇ. దోస్కాచ్

రక్త ప్రసారకసాధన జంతువుకు జత పరచబడినది. కాని తర్వాత ప్రయోగాలలో ఆ సాధన మేరుచేయబడిన అంగానికి అనుసంధించబడినది. ఒక్కొక్కప్పుడు విషాన్ని కలిగిన బొమ్మథాలల్ల (నుత్తురుందు కల్ల కూడా) మరణం సంభవించవచ్చు. శ్వాస స్తంభించిపోవచ్చు. స్వయం చోదక కృత్రిమ రక్త ప్రసార సాధనపు వాళ్ళములు అందుకల్ల వేరు చేయబడిన శిరస్సుకు చెందిన కుడివైపున్న (కారోటిడ్ ఆర్టెరీ) ఎక్కువ మందం కలిగిన రక్తనాళానికి జత పరచబడినవి. రక్తము గడ్డకట్టి పోకుండా ప్రత్యేక రసాయనిక (స్పెషల్ టైబిలైజిప్) కాపాడినది. ఈ ప్రయోగం ద్వారా మృత జంతువుకు కృత్రిమ రక్త ప్రసరణ కల్పించబడిన 5 లేక 6 నిముషాల తర్వాత దాని గుండెకాయ పనిచేయు మొదలు పెట్టినది. ఒకవిధమైన లక్షణ లేనప్పటికీ దాని నాడి కొట్టుకొనసాగింది. శ్వాస మొదట్లో బిక్కు బిక్కు మనిపించినప్పటికీ, 10 నిముషాలల్లో ఆధారస్థితికి రాగలిగినది. 15 నుండి 20 నిముషాలల్లో కుక్కకు ప్రాణ స్పందన కలిగి, దాని కళ్ళు మిణుకు మిణుకు మన్నాయి. సంతృప్తికరమైన పరిస్థితి కనపించిన తర్వాత ఈ సాధన విడదీయబడినది. మర్నాడు కుక్క విపరీతంగా నిద్రించి, నీళ్ళు కట్టి తర్వాతకి తలనాడించగలిగినది. కాని రెండవరోజు కుక్కలేచి, తిని దాహం తీసుకొని తిరగ సాగినది. పిలిచినప్పుడల్లా తోడిస్తూ సమాధాన మిచ్చగలిగినది. ఇటువంటి ప్రయోగానికి గురిచెయ్యబడిన జంతువులు చాలా కాలం బతికివుండినప్పటికీ, మామూలు కుక్కలకంటే మందగించినవి.

మనిషిని బ్రతికించటం

మనిషిని పునర్జీవితుడ్డు చెయ్యగలిగిన ప్రక్రియలు ఇంకా పరిపూర్ణంగా ఫలప్రదం కాలేదు. కాని రక్త ప్రసరణను స్తంభింపజేసి, హృదయం మీద శస్త్ర చికిత్సలను జరుపగలిగిన పరిస్థితి వచ్చినది. ఇటువంటి అపూర్వ శస్త్ర చికిత్సలను ప్రప్రథమంగా ప్రసేవెట్టిన భార్యాది, 1928 లో, సోవియట్ వైద్య విద్యాప్రవీణుడు ప్రొఫెసర్ ఎస్. తెరచినోస్కీకి దక్కినది. ఎం. అనిచేమ్ సాధ్యతలలో మాస్కో శాస్త్ర విజ్ఞానసంస్థయొక్క ప్రయోగిక శస్త్ర చికిత్స సాధన నిర్మాణ విభాగం, ఈ కృత్రిమ రక్త ప్రసారకోపకరణములు నిరంతరంగా అభివృద్ధికరమైన పద్ధతులలో తయారు చేయబడుతున్నాయి.

సోవియట్ దేశ వైద్య విద్యా పరిషత్తుకు చెందిన ఎం.వి. విష్నెవిస్కీ విద్యాసంస్థలో ఇటీవల ఒక నూతన కృత్రిమ రక్త ప్రసార కోపకరణము ఎ.వి.ఎ. అయినదానిచేతబడి అనేక శస్త్ర చికిత్సలలో పరీక్షించబడినది. ఈ పరికరసహాయంతో రక్తాన్ని స్తంభింపజేసి, గుండెకాయను పూర్తిగా వేరుపరచి ఆ "ఆర్ద్రరహితమైన" హృదయం మీద శస్త్ర చికిత్సను జరుపబడుతున్నది.

("టాస్" నుండి)

ప్రయోగ శాస్త్రమగుటకు ఒక వారంలోపుబడుపాటు "మానవ విద్యా వారం" జరుపబడ్డాడు.

ఆశ!

కౌముది

గుండె గుంగారు వేడివేడిగ
నిండి వెల్లులవాకలెన్నో
ఎండిపోయిన ఆశలను
పండించు, సమయము
రాకతప్పదు

నాడునాడుల చేతనత్వము
నిండి వైరాగ్యము నశించి
వాడ వాడల తిరిగి
వుత్సాహము నుమించును

మధువు లొలుకుచు
కోణకోణములందు సౌఖ్యము
నాటుకాలము రాకతప్పదు
స్వరస్వరమ్మున హర్ష సం
గీతము ధ్వనించుట

నగ్నసత్యము
కణకణమ్మున, నిండిపోయిన
రాక్షసత్వము పోకతప్పదు
సర స్తరమ్మున విస్తరించును
యిలాతలమున

మానవత్వము
అంతరాలు నశించి శాంతికి
ముందిరమ్మయి లోకమంతా
ముందుముందిక కందళించక
తప్పవెన్నో!

కల్పద్రుమములు.

కథానిక

తమ తమ నెలవులు

'రాఘవ'

జ్యేష్ఠమాసం ప్రవేశించి వారం పూటుంది.

పైచలువైంది. రోహిణీకార్తె రెండో పాదంలో గడుస్తోంది. పడమటి వాతావరణం వెగలుగ్రక్కుతూ విసుగుతోంది. ప్రకృతి యాతనపడ్తూ బోసిపోయి వుంది. ఏలూరు శాలవగట్లమీద మామిడిచెట్లు మాత్రం బరువైన జహంగీరు మామిడికాయలతో వున్నాయి. నేరేడుచెట్లు రవ్వంత చిగురు పట్టి వున్నాయి. వాన రాకకోసం యెండిన చెట్లమీద నానాకోయిలలు కూస్తున్నాయి. ఉండీ — వుడికీ వీచే వడగాడ్పుకి రట్టుకోలేక వెర్రెగంగు లెత్తి, రెక్కలల్లార్చుకుంటూ పక్షిగణం నీటికోసం-నీడకోసం సాక్షిభిన్నూ తిరుగాడుతున్నాయి. చుక్కనీటికోసం నెత్తి కులు పడిన భూములు అంగలార్చుతూంటూ నీరసంగా నిరీక్షిస్తున్నాయి. శాత్తకాలపు నీటికి కైతులంతా రోజులు లెఖ్ఖపెట్టుకున్నారు అక్కడక్కడ పొలాల మధ్య నూతులుబడిసి, ఏతాంద్వారా నీటితోడి ఆకుమళ్ళు పోశారు. కొన్ని మెలకెత్తుతున్నాయి. పరికొన్ని నారు నర్లు భూమికి అంగుళ మిత్తుపెరిగి, వడగాల తొలకు తలలూపుతున్నాయి... నారు ఎళ్ళ తరుణంలో, ఎన్నయిన ప్రదేశంలో నిలబడగలిగి పొలాలవంక చూస్తుంటే ఆకుమచ్చని నీళ్ళిడు తిలచీలు అక్కడక్కడా పరచినట్లు అనిపిస్తుంది... కాసీసద్దిగ యెండకు నారు ఎళ్ళ శోభ స్వాగతీ కృతంగా ముఖాన్ని తుడుచుకున్నాడు. నీటికి వైభాగమంతా వేడెక్కి వుండటంచేత యింకా కొంచెం లోతుకు దిగి, చల్లని నీటిని తాకి, దోసిళ్ళతో పుక్కిట్లుపట్టి దాహంతీర్చుకొన్నాడు అప్పటికిగాని, భూమయ్య ఒక స్థితికొచ్చినట్లు కనబడలేదు.

మళ్ళా నడక ప్రారంభించాడు...

ఎదురుగా - దూరాన - చెమరుగట్టు దిగువన కొన్ని పూరిళ్ళు, పీడితప్రజా నీడం నివసించే మరికొన్ని తాలూరు గుడిసెలు - వాటి మధ్యగా జేవాలయ మంటపం కనిపిస్తోంది. అందరా నడుస్తున్నంతసేపూ, భూమయ్య అంతరాత్మలో అనుభవిస్తున్న కష్టసుఖాల్ని గూర్చి - మారిపోతున్న యీ కాలవైపరీత్యాన్ని గూర్చి - తలపోతుసాగాడు. మధ్య మధ్య ఆతని ఆలోచనలతో పేడపేడ పట్టూర్పులు ఇలికి వస్తున్నాయి.

చెమరుగట్టు దిగాడు. ఇంటిముఖం మూడాలంటే యింకా నాలుగైదు బజార్లు దాటిపోవాలి. అంటే రమారమి రెండుఫర్లాంగులైనా బరువుగా నడవాలి. భూమయ్య అలాగే అడుజోడు బజారు వేడియనుకలలో దిగబడిపోతున్నా బలంకొద్దీ వైకితీసుకొంటూ ఉడుగులు వేస్తున్నాడు...

"పృథివితో నాస్తి దుర్భిక్షం" అనే మాటమీద భూమయ్యకు యెంతో నమ్మకం వుంది. అందువల్ల అతను తన సంసారానికి యేనష్టం రాకుండా పోసుకోవటానికి యెంతో కష్టపడ దలిచాడు. ఉన్న ఒక్కొడుకూబాగా చదువుకొని, పెద్దవాడై గొప్పవుద్యోగం చేసి, తన సంసారానికీ - వంశానికీ - పరువు ప్రతిష్ఠల సంపాదించాలనిఅతని వూహ. తినకున్న ఒక్క కొడుకు విషయంలో యిస్తాను తానెంత బాగా కష్టపడితే అంతకు రెట్టి ఆధికంగా తన వార్ధక్య దశలో కొడుకుద్వారా యెంతో సుఖాన్ని పొందటం జరుగుతుందికదా అని అతనికి మిక్కుటమైన ఆశ. అలాగే కూతురు విషయంలో ముఖాన్ని తుడుచుకున్నాడు. నీటికి వైభాగమంతా వేడెక్కి వుండటంచేత యింకా కొంచెం లోతుకు దిగి, చల్లని నీటిని తాకి, దోసిళ్ళతో పుక్కిట్లుపట్టి దాహంతీర్చుకొన్నాడు అప్పటికిగాని, భూమయ్య ఒక స్థితికొచ్చినట్లు కనబడలేదు.

మళ్ళా నడక ప్రారంభించాడు...

ఎదురుగా - దూరాన - చెమరుగట్టు దిగువున కొన్ని పూరిళ్ళు, పీడితప్రజా నీడం నివసించే మరికొన్ని తాలూరు గుడిసెలు - వాటి మధ్యగా జేవాలయ మంటపం కనిపిస్తోంది. అందరా నడుస్తున్నంతసేపూ, భూమయ్య అంతరాత్మలో అనుభవిస్తున్న కష్టసుఖాల్ని గూర్చి - మారిపోతున్న యీ కాలవైపరీత్యాన్ని గూర్చి - తలపోతుసాగాడు. మధ్య మధ్య ఆతని ఆలోచనలతో పేడపేడ పట్టూర్పులు ఇలికి వస్తున్నాయి.

చెమరుగట్టు దిగాడు. ఇంటిముఖం మూడాలంటే యింకా నాలుగైదు బజార్లు దాటిపోవాలి. అంటే రమారమి రెండుఫర్లాంగులైనా బరువుగా నడవాలి. భూమయ్య అలాగే అడుజోడు బజారు వేడియనుకలలో దిగబడిపోతున్నా బలంకొద్దీ వైకితీసుకొంటూ ఉడుగులు వేస్తున్నాడు...

"పృథివితో నాస్తి దుర్భిక్షం" అనే మాటమీద భూమయ్యకు యెంతో నమ్మకం వుంది. అందువల్ల అతను తన సంసారానికి యేనష్టం రాకుండా పోసుకోవటానికి యెంతో కష్టపడ దలిచాడు. ఉన్న ఒక్కొడుకూబాగా చదువుకొని, పెద్దవాడై గొప్పవుద్యోగం చేసి, తన సంసారానికీ - వంశానికీ - పరువు ప్రతిష్ఠల సంపాదించాలనిఅతని వూహ. తినకున్న ఒక్క కొడుకు విషయంలో యిస్తాను తానెంత బాగా కష్టపడితే అంతకు రెట్టి ఆధికంగా తన వార్ధక్య దశలో కొడుకుద్వారా యెంతో సుఖాన్ని పొందటం జరుగుతుందికదా అని అతనికి మిక్కుటమైన ఆశ. అలాగే కూతురు విషయంలో

గూడా ఎన్నో తలపులు లేకపోలేదు. త్వరగా పెళ్లిచేసి, ఒక మంచి యింటికి కోడల్ని గా చేయాలని నిత్యమూ ఊగిస్తూ వుండేవాడు. తమ సంతానం వృద్ధిలోకి రావాలని యే తల్లిదండ్రులు ఆకాంక్షించకుండా వుంటారు?...అలాంటి ఆశ - పూచాలే గనుక లేకపోతే, ఆ సంసారం వృద్ధిలోకి రావటమూటుయెలాగున్నా, చితికిపోవటం మాత్రం అక్షరాలా సత్యం. ఏమిటో కొన్ని రకాల కోర్కెలు - ఆశలు - వూహలు మానవుణ్ణి కొంతకాలం బ్రతికిస్తూ వుంటాయి. చలించని హృదయాన్ని గూడా చలింపచేస్తూవుంటాయి. నని చెప్పుతున్నట్లూ - నా జీవితంలో బ్రతకటానికి విలువను చూపించారని తృప్తిచెందుతున్నట్లూ - యెప్పుడైనా మీరు చేసిన సహాయానికి నేను ఋణం తీర్చుకుంటానని బాధపడ్తున్నట్లూ-"నన్ను దీవించండి!" అతిన పాదాలపై మోకరిల్లినట్లూ ఒక్కొక్కప్పుడు భూమయ్య స్వప్న సుఖాన్ని అనుభవించాడు...హృదయం ఉలరించింది. నయనాలు చెమ్మగిల్లాయి. ఒకవైపు కన్న కుతునివై తోయటం-వేరొకవైపు ఒక నిర్మాణ్యవిష్టుల జాలీ-దయా - సానుభూతీ - సంతోషం... భూమయ్య, యీ కండంతో సంఘర్షణలో సతమతమవుతూ-పిప్పాడుగాని, పర్యవసానత్వంతో యింటి గుమ్మం తొక్కాడు...

వసారా అంతానిరవంగా - నిశ్చలంగా - నిశ్శబ్దంగా వుంది. శంకరం ఒక బల్లచిరర దిగులుతో కూర్చొని తమ కష్టపడి చదివిన రోజుల్ని నెమరుకతెచ్చుకుంటూకన్నీరు కారుస్తున్నాడు. అతని కెదురుగా తల్లి నిశ్చల నిరీహ నేత్రాలతో, తను పెట్టుకున్న ఆశలు అడియాశలు అయినయ్యే అనే ఆందోళనతో కొడుకుని అదేపనిగా చూస్తోంది. మెట్టీకు కొచ్చిన భారతి, ఒక గుమ్మ కానుకొని తన అన్నగారి మనోవ్యథను పాలు పంచుకుంటూ వియోగాలోచనలతో కలవరపడుతోంది.

ఈ నిర్వేదాన్నికమైన వాతావరణ (మిగతా 5 పేజీలో)

శృంగార లలిత నిలయమైన మణిపూర్ నృత్య సంప్రదాయం

అస్సాం రాష్ట్రానికి ఈశాన్య సరిహద్దులో హిమవత్పర్వత పంక్తుల మధ్యలో వున్న ఒక ప్రాంతంలో మణిపూర్ మండలంవుంది. భారతీయ నాట్యకళారీతుల్లో ఆయా ప్రాంతీయ నాట్యాల ననుసరించిచూస్తే మణిపూర్ నాట్యకళా సాంప్రదాయాలు అత్యధికస్థానాన్ని అలంకరిస్తున్నాయి.

దక్షిణ హిందూదేశపు వీధిభాగవతం-యక్షగానం - బొమ్మలాటల మాదిరి, ఉత్తర హిందూస్థానంలో రాసలీలా-రాసలీలా-యాత్రా - రూపూపర్ మొదలైన జానపద కళారూపాలు విశేష ప్రచారంలో వున్నాయి. వాటిలో రాసలీలా నాట్యం మణిపూర్ ప్రాంతంలో బహుళ ప్రచారంలో వుంది. రాసలీలా నృత్యం చక్కని గేయాలతోటీ నృత్యాలతోటీ నిండి వుంటుంది. రాసలీలా నాట్యానికి ఇతిహాసం శ్రీకృష్ణలీలలు - ఈ కథాభాగాన్ని 5 అంకాలుగా విభాగించి ప్రదర్శిస్తారు. ఇందులో ప్రేయసీ ప్రియుల సమాగమంతో రసవత్తరంగా నాట్యం నడుస్తుంది. మణిపూర్ రాసలీలా నృత్యాలు, భాగవత సాంప్రదాయాల ననుసరించి, భరతనాట్య శాస్త్రాన్ని అనుసరించే నడుస్తాయి. ఇందులో తుంజి - వసంత - మహా - నిత్య - అనే ముఖ్యమైన నాలుగు రాసనృత్యాలు రాసలీలా నాట్యంలో సమ్మిళితంచేసి ప్రదర్శిస్తారు.

రాసలీలా నృత్యాలు ఎక్కువగా రాజులు, జమీందార్లు ఆస్థానాల్లోగానీ, స్థానిక కళాకారులు, శ్రీమంతులు ఇతర ప్రముఖుల సమక్షంలోగానీ ప్రదర్శింపబడతాయి.

ఇలా ప్రదర్శించబడే రాసనృత్యాలకు శుద్ధసంప్రదాయ సంగీత విద్వాంసులుకూడ ఆస్వాదనం చేయబడతారు. రాసలీలా నృత్యాల్లో, ఉత్సవాల్లో, వైష్ణవుల దృష్టిలో ఎంతో ఆధ్యాత్మిక ప్రభావమున్నది.

రాసలీల ప్రదర్శనాలకు రాధలయాకారంగల మండపాలను నిర్మిస్తారు. వీటిని రాసమండపాలని పిలుస్తారు. ఈ మండపం మధ్యభాగాన్ని రంగస్థలంగా వుపయోగిస్తారు. మండప మధ్య భాగంలో ఇలా ప్రదర్శనం ప్రారంభిస్తే ఆ మండపం చుట్టూరా, స్త్రీలూ, పురుషులూ కూర్చుంటారు. అంటే ఏ ప్రక్కన ప్రేక్షకుడు కూర్చున్నా రాసలీలా నాట్యాన్ని చూడవచ్చు.

రాసలీల వేషధారణ

రాసలీలా నృత్యాలలో పాత్రధారుల్లో కృష్ణుడొక్కడే పురుషపాత్ర. మిగతావారంతా గోపికలు గానో, రాధలుగానో వుంటారు. కృష్ణుడు ఎల్లప్పుడు పట్టుపీతాంబరాలు ధరించి నెత్తికి రత్నఖచితమైనకిరీటంతో, శరీరంనిండా ధగధగలాడే భూషణాలతో, చేతిలో వేణువు, గిరగా తిరిగిన శిరోజాలతో పాదాంతం కృష్ణభగవానుడులా కృష్ణ పాత్రి అలంకరించబడుతుంది.

ఇక గోపికలుదరూ ఎల్లటివిగాని, కల్లటివిగాని పరికిణీలు కట్టి, చీరుమైన రవికెలు తొడుగుతారు. నెత్తికి రోజాకారంగల కిరీటాలు ధరించి, తెల్లని పల్చని ముసుగుతో అలంకరించబడతారు.

రాసలీలా నృత్యాల్లో ఇతిహాసాలు ఎంతో భక్తిపూర్వకమైనవే వుంటాయి జయదేవుడు వ్రాసిన గీత గోవిందం, కల్పతరు, గోవింద లీలామృతం మొదలైనవి ప్రదర్శించబడతాయి. వీటిలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించేది గీత గోవిందం.

ప్రదర్శనం

పైన వివరించిన ఇతిహాసాలు ఆధారంగా కీర్తనలతోనూ అష్టపదులతోనూ వాద్యసమ్మేళనంతో ప్రదర్శనం ప్రారంభమౌతుంది. అనంతరం రంగస్థలంపైకి సూత్రధారుడు ప్రవేశిస్తాడు. ప్రదర్శించబోయే కథాసారాంశాన్ని అంతా విపులంగా వివరించి రాబోయే ముఖ్యపాత్రధారుల్ని పరిచయం చేస్తాడు. తరువాత శ్రీ కృష్ణుడు ప్రార్థనతో-భంగిమరేంగ్ అనే నృత్యం ప్రారంభమౌతుంది.

మన భరతనాట్యంలో వర్ణాలు, కృతులు, స్వరజతులు, తిల్లానం, అలరింపులతో వరసగా ఎలా ప్రదర్శింపబడతాయో

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

అలాగే రాసలీలా నాట్యం ప్రముఖంగా వరుసగా ఖురలనలేంగ్—భంగీరలేంగ్ బ్రిన్నయ్—బృందావళి పలేంగ్—గోష్టబృన్నన్—గోష్టపలేంగ్—అనే నృత్యాలు ప్రదర్శింపబడుతాయి. పై నుదహరించిన అయిదు రకాల నృత్యాలలోనూ, భంగీరలేంగ్—ఖురలపలేంగ్—బ్రిన్నయ్—ఈ మూడు నృత్యాలూ లాస్యజాతికి—బృందావళి పలేంగ్—గోష్టపలేంగ్—గోష్టి బృన్నన్—పలేంగ్ తాండవజాతికి చెందాయి.

పైన పొదుపరించిన అన్ని నృత్యాలకీ ప్రముఖస్థానాన్ని ఆక్రమించేది. భంగీ పలేంగ్ - ఈ నృత్యశాలదా దాపు ఒక అరగంటవుంటుంది. నృత్యకారులు ఎంతో భక్తిపారవశ్యంలో మునిగిలయబద్ధంగా ఆడుతూ శ్రీకృష్ణుడు వేణుగానం చేస్తూ రాధతో గోపికల మధ్యలో ప్రత్యక్షమవుతాడు కృష్ణుడు వివిధ భంగిమలు, అవతారాల ఆకృతితో ప్రేక్షకులకు దర్శనమిస్తాడు. దీనిలో రాసలీలానృత్యం సమాప్తమౌతుంది.

కీర్తన నాట్యం

వైష్ణవమత ప్రాబల్యంలో చలన్ నర్తన్ అనే ఈ కీర్తన నాట్యం వుద్భవించి, తరువాత ప్రజామోదాన్ని పొందింది. మండేర అనే కరతాళాలను ధరించి, ఆర్థవలయాకారంగా నర్తకులు నిలబడతారు. ఇలా నిలబడిన అర్థవలయపు కొనలలో "బోల్" అనే మణిపూర్ మృదంగాన్ని చేతపట్టుకుని ఎత్తైన నర్తకు లుంటారు. అర్థవలయపు మధ్యభాగంలో ధీరవిద్వాంసుడు ప్రేక్షకులకు అభిముఖుడై నిలబడతాడు. నర్తకులందరూ ఎంతో వ్యాయామంచేసి దారుఢ్యంగా వుంటారు. వంకటి తో తిని పహారుభుతంగా గెంతుతూ వాయిస్తారు. నర్తకులు నృత్యాలు చేస్తూ, నృత్యాన్ని మహోద్వేగంగా నడుపుతారు. ఈ విధంగా కీర్తన నాట్యం పరాకాష్ఠను పొందింది. ప్రేక్షకులను ముగ్ధుల్ని చేస్తుంది.

గోష్ట లీలా నృత్యం

అన్ని నృత్యాలూ, ఆయా పర్వ దినాల్లో జరిగేట్లు ఈ గోష్ట లీలా నృత్యాలు కూడా నిర్దిష్టసంగతులు అయివుంటాయి. ఈ గోష్టలీలల్ని ప్రత్యేక లీలలని పిలుస్తారు. గోష్టలీలలయొక్క కథా సారాంశం ఏమిటంటే, శ్రీకృష్ణునితనంతో పాటు ఆడుకోవడానికి పిలవించకపోయినా యాదవుల పిల్లలు యశోదమ్మను ప్రార్థించటం. తిమ్మాలు యశోద అనుమతిని తీసుకుని శ్రీ కృష్ణునితో కలసి ఆటలు, పాటలు పాడటం, ఆడవి పిలుపు చేయటం, కాళీయుడ్ని మొదలైన విశేషాలు అన్నిటినీ ప్రదర్శిస్తారు. గోష్టలీలల్లో ముఖ్యంగా పిలిచే ఘట్టాలు ఇవే.

ముఖ్యంగా మణిపూర్ నృత్యాలన్నీ భక్తి సంబంధించినవే. కేవలం కృష్ణునికి సంబంధించినవే మణిపూర్ నృత్యకారులు భగవద్భక్తితో తాదాత్మ్యాన్ని పొందుతూ వుంటారు. మణిపూర్ నృత్యాన్ని ఎంతో బౌచిత్యంతో ప్రదర్శించబడుతూ వుంటాయి.

అస్త్రవిన్యాస నృత్యం

ఈ అస్త్రవిన్యాస నృత్యాలు ముఖ్యంగా దుర్గాపూజా మహోత్సవాలు లోనూ, కాళీపూజ సందర్భాలలోనూ ప్రదర్శిస్తూ వుంటారు. ఈ నృత్యాలు కర్తులు, హూలాయి, బరిసెలు, ఈటెలు వుపయోగిస్తారు చూడటానికి అతి భయంకరంగా ఈ నృత్యం వుంటుంది ఈ నృత్యం వ్యాయామాత్మకమైనది. ఈ నృత్యంచేసే నృత్యకారులు, శరీర పాటవం ఎంతో బలిష్ఠంగావుంటుంది. ఎంతో దీర్ఘకాల అభ్యాసంతో ఈ నాట్యం గరిడీల నృత్యాన్ని సాధిస్తారు. స్త్రీలకంటే పురుషులే ఈ నృత్యాన్ని ఎక్కువ మండచేస్తారు. పూర్వం స్త్రీలుకూడా చేసే వారని ప్రతీతి. ఈ నృత్యకారులు యుద్ధ నృత్యాలను వీరోచితంగా చేస్తారు. బరిసెలతోనూ ఈటెలతోనూ అడవి జంతువులను వేటాడేట్లు వేటనృత్యాలను నాట్యం కొండజాతులవారు చేస్తూ వుంటారు. అంటే వీరత్వ రస ప్రధానమైన నాట్యకళాకారులు, కరకాసురుని వధల నాటకాల్లో కూడా ఈ అస్త్ర నాట్యాలను ప్రదర్శిస్తారు.

ప్రాచీన నృత్యం లైహరోబా

మణిపూర్ నృత్యాలలో అత్యధిక ప్రకారంలోవున్న లైహరోబా అనే నృత్యం అతి పాచీనమైనదని చెప్పవచ్చును. లైహరోబా అనేది ఒక నృత్య నాటకం. లైహరోబా అంటే అది ఒక దేవతల యాత్రవం అని అర్థం. లైహరోబా అనే రెండుకాల అతి ప్రాచీన నృత్యాలు ఈ నాటికీ మణిపూర్లో ప్రదర్శనంలో వున్నాయి. ఈ నృత్యాలు ప్రతి సంవత్సరం మైరాంగ్ గ్రామంలో ఏప్రిల్, మే నెలలలో, థాంజింగ్ దేవాలయ ప్రాంగణంలో పదిరోజులపాటు అతి వైభవంగా జరుగుతాయి. ఈ నృత్యోత్సవాలలో ఆకర్షణంది స్త్రీలూ పురుషులూ పాల్గొంటారు.

మైరాంగ్ పర్వ

ఈవిధంగా జరిగే నృత్యనాటకంలో మైరాంగ్ పర్వ అనే ఒక పురాణం లోని ఇతిహాసాన్ని తీసుకుని అభినయిస్తారు. ఇలా నటించే సమయంలో కథా సారాంశానుసరించి ఏకపాత్రలు, ద్వంద్వాత్రలు, మూకనృత్యాలు కూడా జరుగుతాయి. శివ పార్వతులు అవతారాలుగా భావించబడే ఖంబ—జైబీలనుగురించి ఎక్కువగా నృత్యాలు జరుగుతాయి ఈనృత్యాలు అతిసామాన్యమైనవి, సరళమైనవి. భావంతో నృత్యాలు జరుగుతుంటాయి. ఇలా జరిగే మైరాంగ్ పర్వదినోత్సవ నృత్యాలలో కేవలధారణ ఎంతో ఇంపుగానూ, ఆకర్షణీయంగానూ వుంటుంది. ముఖ్యంగా ఖాంకావుగ్గడి నృత్యాలు ఎంతో అద్భుతకరంగా వుంటాయి.

ఈ నృత్యాన్ని పూర్వం శాస్త్రీ

సాండర్స్ హత్యా ఉదంతం నాటి ఘటనలు

బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఉరూత లూగించిన పెద్దరిస్టుల విప్లవ జీవిత గాథలు

[యశ్‌పాల్ ఉర్దూ భాషలోకేశం లోని ప్రసిద్ధులైన విప్లవకారుల్లో ఒకరు. చంద్రశేఖర్ ఆజాద్, భగత్‌సింగ్, సుఖదేవ్, రాజ్‌గురు - మొదలు గాగల విప్లవకారులకు, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను త్యాగమాయంగా త్యజించిన మహనీయులైన త్యాగమూర్తులకు, ఆత్మీయ అనుచరులు వారితోపాటు అనేక విప్లవ కార్యక్రమాల్లో క్రియాత్మకంగా పాల్గొన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ మరణించిన తరువాత 'హిందూస్థాన్ సామ్యవాద ప్రజాతంత్రసేన, (హి.స ప్ర స)కు వీరు 'కమేండర్ - ఇన్ - ఛీఫ్'గా ఎన్నికయ్యారు. వైస్రాయి లార్డ్ ఇర్విన్ ప్రయాణించిన స్పెషల్ ట్రైన్‌క్రింద బాంబు ప్రేల్చిన మహా సాహసికులు. అంత్ర ప్రభుత్వం వీరికి జన్మశిక్షను విధించింది.

యశ్‌పాల్ ఒక్క విప్లవకారులే కాకుండా వున్నతు సాహిత్యపరులు కూడాను హిందీ సాహిత్య క్షేత్రంలో వీరికో ప్రత్యేక స్థానం వుంది. వీరు హిందీలో వ్రాసిన 'సింహావలోకనం' అనే గ్రంథం, భారత దేశంలోని సాయుధ విప్లవ పోరాటాన్ని చిత్రించుతుంది

ఈగ్రంథాన్ని తెలుగులోకి అనువాదం చేశాను. పాఠకుల జ్ఞానాన్ని తృప్తిపరచడానికి కాశ్మీరు లోయలోని కొన్ని సంఘటనలకు క్రింద వుదహరిస్తున్నాను.]

ఆరోజుల్లో సంయుక్త ప్రాంతం అల్లకల్లోలంగా వుంది. సాయుధ విప్లవం కొనసాగడానికి యేవిధమైన ఆశా కనుపించేదికాదు. కాకపోతే, కాకోరి కేసు బంధితులను విడిపిస్తే కొంత వరకూ ఆశాకాంక్షలు కలిగించవచ్చును. వాళ్ళను విడిపించడానికి ఎన్నో ఉపాయాలను వూహించాము కానీ, ఆ వూహలన్నీ కార్యరూపాన్ని దాల్చకుండానే కరిగిపోయాయి. చివరకు విసిగి కాకోరివళ్ళకు నాయకుడైన రామప్రసాద్ బిస్మిల్ తన ప్రసిద్ధమైన ఈ గేయం ద్వారా మాకు సందేశాన్ని పంపించాడు.

"మిట్ గయా యా బ్ మిట్ నే వాలా ఫిర్ సలూం యహాం తో క్యా?
దిల్‌కి బర్బాదీ కా బాద్ ఉస్కా పయాం ఆయా తో క్యా?
(వ్యవహారం చేయుమించాక పశ్చాత్తాపపడి ప్రయోజనం ఏంటి?)

ఏదో ఒక విధంగా బయటపడితే ఇంగ్లీష్ ప్రభుత్వంతో మనస్సు తీరా పోరాడాలని బిస్మిల్ కోర్కె. కానీ, అతడిని జైలునుండి బయటికి తీసుకురాగల బలం మా సంఘానికి లేకపోయింది పాపం అతడికోర్కె కపోల కల్పనగానే వుండిపోయింది.

శివర్మ్మ సంయుక్త ప్రాంతపు 'దాదా' నాయకత్వంలో బిస్మిల్ పోయాడు. వారితో లాభంలేదని నిశ్చయించుకొని బిస్మిల్‌ను కల్సుకోవాలను కొన్నాడు ప్రత్యేకంగా ఆయుధాలు ఎక్కడ దాచారో తెల్సుకోవడానికి? అప్పుడు బిస్మిల్ గోరఖ్‌పూర్ జైల్లో వున్నాడు. డిసెంబర్ 17 వ తారీకున అతడిని వురితీసివేస్తారు

ఉరిశిక్షను పొందే అభియుక్తుడికి ఒకరోజుముందు తనవాళ్ళను కల్సుకోవడానికి అవకాశం ఇస్తారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునని వుద్దేశ్యంతో శివర్మ్మ గోరఖ్‌పూర్ చేరాడు. బిస్మిల్ తండ్రితో కలిసి తనూ ఒక బంధువుగా జైలులోపలికి పోవాలని శివర్మ్మ ఆశయం! కానీ, బిస్మిల్ తండ్రి శివర్మ్మను తనతోపాటు లోనికి తీసుకపోవడానికి ఇష్టపడలేదు అయినా శివర్మ్మ ఓటమిని ఒప్పుకోక జైలుగేటుదగ్గరకు వెళ్ళి నిలబడ్డాడు; ఎలాగయినా లోపలికిపోయే అవకాశం లభిస్తుందేమోనని!

బిస్మిల్ తండ్రి ఇంటిదగ్గరనుండి వచ్చేప్పుడు భార్యను వెంటతీసుకురాలేదు ఆమె, కొడుక్కు సంభవించిన దుస్థితికి ఏడ్చి గోలచేస్తుందని తండ్రి భావించాడు కానీ, వీళ్లు జైలు గేటుదగ్గరకు పోయేసరికి ముందే ఆమె అక్కడ సిద్ధంగా వుంది శివర్మ్మ ధైర్యం చేసి బిస్మిల్ తల్లితో యీలా అన్నాడు "బిస్మిల్‌ను కల్సుకోవడానికి పార్టీ నన్ను పంపించింది కానీ, నాన్నగారు నన్ను తీసుకుపోవడానికి యిష్టపడటంలేదు దయవుంచి మీరైనా అతడిదగ్గరకు తీసుకుపోండి"

బిస్మిల్ తల్లి యీలాన్నది "బిస్మిల్ పార్టీ రుసిషియంటు న్నావుకనుక నీవూ నా బిడ్డవే! నిన్ను లోపలికి తీసుకుపోతాను నిన్ను ఎవరైనా ఎరవున్నీవు అని అడిగితే నాకు మేనల్లుడవౌతావని చెప్పు ఆపైన అంతా నేను చూసుకొంటాను"

బిస్మిల్ తల్లి అతనితో పాటు శివర్మ్మను జైలులోపలకు తీసుకుపోయింది. తల్లికీ బిస్మిల్‌కూ రగిన సంభాషణను శివర్మ్మ మారుపేరుతో గాండ పత్రిక ప్రత్యేక సంచికలో ప్రచురించాడు ఆతల్లికొడుకుల సన్నివేశాన్ని అతి కరుణాయుతముగా చిత్రించాడు శివర్మ్మ.

వాళ్లను తిరిగి చూడగానే బిస్మిల్ దుఃఖాన్ని ఆపుకోలేక బావురుమన్నాడుట. అప్పుడు తల్లి ఇలా అలడిని విదిలించి పేసింది. "ఛీ...ఛీ... ఏమిటీ పిరికితనం? నా కొడుకు దేశభక్తుడనీ, వీరుడనీ, దేశం కోసరం ప్రాణాన్ని బలితం త్యాగం చేస్తున్నాడనీ - గర్విస్తూ నేడిక్కడికి వచ్చాను. సూర్యుడస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని నా కొడుకు ఎదిర్చినాడని నేనానందిస్తున్నాను. నీకేమిటి ఇలా ఏడుస్తావు? అంగ ఏడ్చి చేవాడివి ఈ గారిగ ఎందుకు నడచావు అన్నది.

బిస్మిల్ కన్నులు తుడుచుకొన్నాడు. దాగా కాలినడకన పోలీసు కచేరీకి బయలుదేరాడు. తరువాత ఆజాద్ భగత్‌సింగ్‌లు సైకిళ్ళమీద బయలుదేరి వెళ్ళారు. రెండు రోజుల క్రితమే ప్రణాళికను నిర్ణయించుకోవడం జరిగింది సంఘటన జరిగితే ఏం చేయవలసినది, ఎవరైనా పెంబడిస్తే ఏం చేయవలసినది .. మొదలైన విషయాలన్నింటినీ ముందే నిశ్చయించుకున్నాము.

సాండర్స్ మోటారు సైకిల్‌మీద పోలీసు కచేరి ఆవరణనుండి బయటికి వచ్చేప్పుడు, రాజగురూ, భగత్‌సింగ్‌లు అతడిమీద పిస్తోళ్ళు ప్రేల్చేస్తారు. అక్కడే దగ్గరలో జయగోపాల్ ఒక సైకిల్ పెట్టుకు నిలబడుతాడు. మనోరులకు సైకిల్‌ని చెడిపోతే బాగు చేసుకొంటున్నట్టుగా వుంటుంది జయగోపాల్ ఇలా సైకిల్ పెట్టుకు నిలబడడంలో ఉద్దేశం? సాండర్స్ మోటారు సైకిల్ దబ్బును తప్పుకొని ముందుకు పోతే వెంటనే భగత్‌సింగ్, జయగోపాల్ దగ్గరవుంచే ఈ సైకిల్‌ను వేసుకొని పెంబడించి కాల్చేస్తాడు?

ఆజాదు కచేరికి ఎదురుగా వున్న డి. ఎ. వి కాలేజీ యొక్క ఆవరణలో కటకటాలకు వెనక నిలబడివున్నాడు. సాండర్స్‌ను కాల్చాక రాజగురు, భగత్‌సింగ్‌లు అటువంటే డి ఎ వి కాలేజీ హాస్టళ్ళలోకి వెళ్తారు. ఎవరైనా భగత్‌సింగ్, రాజగురువులను పెంబడిస్తూవస్తే ఆజాద్ పెంబడించే వాళ్లను ఎదుర్కొని భగత్‌సింగ్‌కూ రాజగురుకూ పారిపోవడానికి అవకాశాన్ని కల్పిస్తాడు ఆజాద్ చేతిలో మౌజర్ పిస్తోల్ వుంది పిస్తోల్ పెట్టే బరువు వుండకుండ తగిలిస్తే ఈ మౌజర్‌ని పైట్లో భుజానికి టాకించి కాల్చవచ్చు ఈ పిస్తోల్‌తో మామూలుగా పోరాడకుండా దూరానికి కాల్చవచ్చును మౌజర్‌లో పగుండ్లు ఒకసారి నింపుకొనవచ్చును. ఆజాద్ రెండు నిండు మాగజీనులను కూడా జేబులో పెట్టుకొన్నాడు.

ఘటన జరగబోయేముందు, భగత్‌సింగూ, రాజగురూ - ఇద్దరూ పోలీసు కచేరీ గేటుకు కొంచెం అవతలగా, ఎవ్వరికీ అనుమానం కలుగకుండా, కనపడకుండా నిలబడ్డారు జయగోపాల్ సొంత్రల ననుసరించి వీరు ముందుకు వస్తారు. సాండర్స్ మోటారు సైకిల్ మీద వెళ్లగా గేటులోకి వచ్చేసరికి చాలునున్న రాజగురువుకూ - భగత్‌సింగ్‌కూ జయగోపాల్ సంకేతం చేశాడు అరుగు లోలోకి వచ్చి రావడంతోనే అరుగు మీదకు లంఘించి అతడి తలకు గురిపెట్టి కాల్చాడు. సాండర్స్ మోటారు సైకిల్‌తో సహా క్రింద పడిపోయాడు. ఒక చిన్న కేకకూడ కన్నుమూశాడు. అనుమానంలేకుండా వుండడానికి భగత్‌సింగ్ పరకాలు నాలుగయిదు గుండ్లను అతడి తలకూ, మెడకూ గురిపెట్టి కాల్చాడు. తరువాత రాజగురువు, భగత్‌సింగ్‌లు కాలేజీ ఆవరణ వైపుకు పరుగెత్తారు

సాండర్స్ పడిపోగానే పరండాలో వున్న పోలీసు ఒకడు అరిచాడు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఫన్న, పరుగెత్తిన పోలీసులూ భగత్‌సింగ్ రాజగురువుల వెంట పడ్డారు. భగత్‌సింగ్ వెనకకు తిరిగి ఫన్నను కాల్చడానికి చేయి ఎత్తాడు. ఫన్న దెబ్బ తప్పించుకోవడానికి పరిగెడాడు. క్రింద పడ్డాడు పిస్తోలు దెబ్బ తప్పి పోయింది, కానీ, మిగిలిన పోలీసులు జంకారు.

ఆజాద్ తన స్థానంనుండి గర్జించాడు "పడండి!"

భగత్‌సింగూ, రాజగురువులు వెళ్ళిపోయారు. ఆజాద్ దారికి అడ్డంగా నిలబడ్డాడు. ఇంతలో హెడ్ కానిస్టేబుల్ చందన్ సింగ్ బూతులు తిడుతూ, మరికొందరు పోలీసులను వెంటవేసుకొని పరుగెత్తుకు వచ్చాడు.

ఆజాద్ తన మౌజర్‌ను రైఫిల్లా బుజానికి టాకించి చందన్‌సింగ్‌ను గదిమాడు "జాగ్రత్త! వెనక్కి తగ్గు!" అన్నాడు.

పోలీసులు ఆగిపోయారు. కానీ చందన్ సింగ్ ఆగలేదు. ఆజాద్ కాల్చాడు. ఒకే దెబ్బతో చందన్ సింగ్ భూమి కరచుకొన్నాడు. ఇక వెన్నెరూ వేంబడించలేదు. ఆజాద్, కూడా కాలేజీ ఆవరణాన్ని దాటి హాస్టల్లోకి పోయాడు. తరువాత ఆజాద్ రాజగురువును తన సైకిల్‌మీద 'గోల్ బాగ్'గుండా 'మజంగ్'కు తీసుకుపోయాడు. కొంచెం ఆగి వారి వెనకాలే భగత్‌సింగ్ కూడా వెళ్లిపోయాడు.

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్‌ను చంపడంవలన లాహోరులో చాలా గోల బయలుదేరింది అయితే అసలు రహస్యం ఎవ్వరికీ తెలియదు సాండర్స్ హత్యనుగురించి తలా ఒక రకంగా చెప్పుకోసాగారు. కొంతమంది దొంగలమురా ఈ పని చేసివుంటుందని కొన్నారు. మరుసటి రోజున ఎర్రని పోస్టర్లు కొన్ని గోడలకు అతికించబడినాయి. వాటిలో ఇలా వుంది:

హిందూస్థాన్ సమాజ వాదీ ప్రజాతంత్ర సేన నోటీస్
సామ్రాజ్యవాదులారా జాగ్రత్త!

మూలం: శ్రీ యశ్‌పాల్
అనువాదం: శ్రీ ఆలూరి భుజంగరావు

జె. పి. సాండర్స్ హత్యతో లాలా లజపతిరాయ్‌గారి మృత్యువుకు ప్రతీకారాన్ని తీర్చుకొన్నాము.

సాధారణుడైన ఒక ఇంగ్లీషు ఆఫీసరు వలన, లాలాలజపతిరాయ్ లాటి అశేష ప్రజానీకపు విశ్వాసాన్నీ, గౌరవాన్నీ చూరగొన్న జాతీయ నాయకుడు అవమానింపబడడం శోచనీయం! ఇది దేశంలోని యువకులకు ఒక సవాల్!!

హిందూదేశపు ప్రజల్లో ప్రాణమూ, రక్తమూ, అభిమానమూ ఇంకా వున్నాయనీ, వారు పూర్తిగా నిరభిమానులూ, నిష్ప్రాణులూ కాలేదనీ - ప్రపంచం ఈ వాడు తెల్సుకొంటుంది కొంత మంది సాహసికులైన యువకులు, తమ ప్రాణాల మీద మమకారం త్యజించి ఈ గౌరవాన్ని నిలబెట్టారు. కానీ, వినారకమైన విషయం, స్వయంగా ఈదేశపు వాసులే ఇలాటి నిస్వార్థులయిన యువకులను నిందించి అవమానపరస్తున్నారు.

అన్యాయపు ప్రభుత్వమా జాగ్రత్త

జలియాలూ, పీడితులూ అయిన ఈ దేశప్రజల మనస్సులను నొప్పించకు! నీ రాక్షసకృత్యాలకు స్వస్తిచెప్పు! ఈ దేశప్రజలు ఆయుధాలు వుంచుకోకూడదని నీవు అనేక శాసనాలను చేశావు. తగు జాగ్రత్తలను వహిస్తున్నావు! అయినా ఈ దేశప్రజలకు పిస్తోళ్ళు, రివాల్వర్లూ దొరుకుతూనే వుంటాయనే విషయాన్ని కుర్చిపోకు ఈ కొద్దిపాటిఆయుధాలతో సాయుధ విప్లవం నెగ్గక పోవచ్చును. జాతీయ ఆవమానానికి ప్రతీకారానికి తీర్చుకొనడానికి చక్కగా సరిపోతాయి మా నాయకులు మమ్ములను నిందించనీ, పరప్రభుత్వం మమ్మలను క్రూరంగా అణచనీ-అయినప్పటికీ ఈదేశగౌరవాన్ని నిలబెట్టడానికి మేము ఎప్పుడూ సిద్ధంగా వుంటాము మమ్ములను ఎంత హింసించినా, ఎంత అణచినా, ఎంత నిందించినా, విప్లవ నినాదాన్ని యిస్తూనే వుంటాము. దిక్కులు పిక్కటిల్లేటట్లు ఊకంఠాలనండికూడా అరుస్తాము—

ఇన్క్విలాబ్ జిందాబాద్!

ఒక మనిషిని హత్యచేసినందుకు మేము చాలా బాధపడుతున్నాము కానీ, ఇతడు క్రూరమైన, నీచమైన - అన్యాయంతో కూడిన ప్రభుత్వానికి ఒక అంగం! కనుకతప్పనిసరి అయింది! ఇతడు భారత దేశంలో బ్రిటిష్ ప్రభుత్వపు ఏజంటు. కనుక హత్యచేయడం జరిగింది. ఈ ప్రభుత్వం ప్రపంచంలోని ప్రభుత్వాలన్నింటిలాగే నీచమైనది. క్రూరమైనది!

మానవ రక్తాన్ని ప్రవహింప జేసినందుకు మేము చాలా బాధపడుతున్నాము, కానీ క్రాంతి అనే స్థండిలం మీద మానవ రక్తాన్ని ప్రోక్షించడం అనివార్యం! ఒక మానవుడిని మరొక మానవుడు దోచుకో వీలు కల్పించిన క్రాంతిని మేము ఆవాహనం చేస్తున్నాము!

ఇన్క్విలాబ్ జిందాబాద్!

18 డిసెంబర్ 1928 సంగి బలరాజ్
నేనాపతి పంజాబ్ ప్రా. సు. ప్ర. స"

పై ప్రకటనలో ప్రజలకు సాండర్స్ హత్యకు సంబంధించిన రాజకీయ కారణం అర్థమయింది. ఇది విప్లవకారుల పనని తెలియగానే ప్రజల ముఖాల్లో ఒకరకమైన గర్వమూ, తృప్తివెలిగాయి.

♦ ♦ ♦

ఆజాద్‌కు చాలా ప్రియమైన గీతం: "మహమే బిదాదో, జాతేహైవిదాయత్ తుఫ్‌హారానే ఆజ్!" (అమ్మా మాకు విడ్కోలు ఇవ్వు, విజయపతాకను ఎగురవేయడానికి వెళుతున్నాము ఇవాళ!) ఈ పాటను పాడి వినిపించమని భగత్‌సింగునూ, రాజగురువునూ, బచ్చన్ (వైశంపాయన్)ను బ్రతిమాలాడేవాడు ఆజాద్. రాజగురువు సాధారణంగా గంభీరమైన స్వభావం కలవాడు. కానీ తన్నిత్తమైన ఛలోక్తులన్నా, హాస్యమన్నా అతడికి చాలా ఇష్టం! ఆజాద్ తనను పైగీతాన్ని పాడుకున్నప్పుడు ఏదో ఒక ప్రేమగీతాన్ని ఆలాపించ మొదలు పెట్టేవాడు! ఇతడు ప్రేమ గీతాలను తరచు భగత్‌సింగ్ దగ్గిర నేర్చుకొనేవాడు. భగత్‌సింగ్‌కు కవిత్వమంటే చాలా ఇష్టం! తను స్వయంగా కొన్ని 'గజల్'లు కూడా వ్రాశారు. రాజగురువు మహారాష్ట్రీడు కావడంవలన అతడి ఉర్దూ వుచ్చారణ చాలా విచిత్రంగా వుండేది 'గజల్'ల్లో 'ఆశిక్' 'మషూక్' పదాలను 'ఆషూక్' 'మాశిక్' అని వుచ్చరించేవాడు. తన ఉచ్చారణ కుదరక పెద్దగా నవ్వేవాడు. 'ఆజాద్' 'విజయకేతు' గీతాన్ని పాడమని బలవంతం చేస్తే నవ్వుతూ, "ఇప్పుడే పోలీసులు వస్తారు విజయకేతువును తీసుకొని" అనేవాడు.

ఒకరోజున రాజగురువు అందమైన స్త్రీ చిత్రంతల ఒక క్యాలండర్‌ని పట్టుకు వచ్చాడు. "నాయ్యాకీ కుండ్" ఇంటిలో గోడకు కొట్టాడు ఏదో పని మీద బయటికి పోయాడు. ఇంతలో ఆజాద్ బయట నుండి వచ్చాడు బచ్చన్ ఆజాద్‌తో ఇలా అన్నాడు. "చూడు భైయ్యా! యీ క్యాలండర్‌ని ఎవరో గట్టుకు వచ్చారు!"

ఆజాద్ క్యాలండర్ వైపుచూశాడు. కనుబొమలు ముడివడ్డాయి. మేకుతో సహా వూడ్చి దెబ్బకి క్యాలండర్‌ని చించి పారేశాడు.

కొద్దిసేపటి తరువాత రాజగురువు వచ్చాడు. క్యాలండరు కనుపడలేదు. "అరే, నా క్యాలండర్ ఏదోయ్!" అరిచాడు.

బచ్చన్ మౌనంగా క్రిందపడివున్న క్యాలండర్ ముక్కలవైపు చూశాడు. రాజగురువు చూపుకూడా అటు పోయాయి. కోపమా, విసుగూకల్సిన స్వరంతో "ఎవరీ పని చేసింది?" అనడిగాడు

"నేను" ఆజాద్ ఘంకరించాడు

రాజగురువు ఆజాద్‌మీద గౌరవం వలన స్వరాన్ని కొంచెం మృదువుగా మార్చుకొని "నీ సెంతో ఇష్టంగా తెచ్చుకొన్నాను ఎందుకు చింపేశావు?" అన్నాడు.

"ఇలాంటి క్యాలండర్లు మన కెందుకు?" ఆజాద్ గదిమాడు

"చాలా అందమైన చిత్రం!"

"నీకూ - నాకూ అందంతో పనేమిటి?" ఆజాద్ కోపంతో స్వరాన్ని హెచ్చించాడు.

"ఐతే, అందమయిన ప్రతిదాన్నీ నాశనం చేస్తావంటావా?" రాజగురువుకూ కోపం వచ్చింది.

"ఆం చేస్తాను!" ఆజాద్ కొమ్మ విరిచాడు.

"ఐతే, పెళ్ళి తాజమహాలును పడగొట్టు!"

"మాటల్లు అయితే పడగొట్టేస్తాము!" ఆజాద్ కండ్లు చింతనిప్పుల్లా మారిపోయాయి.

చుట్టూవున్న మిత్రులు ముసిముసి నవ్వులు నవ్వడం చూసేసరికి రాజగురువుకోపం కర్పూరంలా కరిగిపోయింది అతడూ నవ్వేశాడు

1929 వ సంవత్సర ప్రాంతంలో ఆజాద్‌కు స్త్రీని గురించి బ్రహ్మచర్యాన్ని గురించి వైభావపు దేవి. కానీ, ఒకే సంవత్సరంలో అతడి భావాల్లో వూహించలేనంతి మార్పువచ్చింది వైరాగ్యమైన సవతత్వ దృష్టిలో జీవాన్ని వదలి; సహస్వాభావికమైన ఆధ్యాత్మవాద దృష్టికోణాన్ని అలవరచుకొన్నాడు అనాచారమన్నా విశృంఖలత్వమన్నా ఆజాద్‌కు అసేమిరా గిట్టదు.

1930 నాటి విషయం నాకు బాగా జ్ఞాపకం. కాన్పూరులోని చున్నీగంజీలో వున్నాము ఆజాద్ తరచు ఆ జీవనం విప్లవకారుడిగా వుండబలసిన వ్యక్తి "తగిన విప్లవ కాంక్షను చూసుకొని వివాహమాడడ వుచితం" అంటుండేవు ఎప్పుడైనా కొంచెం హుషారుగా ఉన్నప్పుడు ఇలా అనేవాడు. "మేమిద్దరంఅడవుల్లో, కొండల్లో తిరుగుతుంటాము ఇద్దరు భుజాలనానుకొని రైఫిల్ వుంటుంది. బుర్ర నుంచి నిండా టోపీలుంటాయి కేత్రుపుల మధ్యలో పడుకొని పోలీసులు వస్తారు

మాటలంటున్నా కదిలాడా?"

భూమయ్య, శంకరం వ్యవహారాన్ని తూట్లు పడేయ సాగాడు. కథ్య స్థానమేదో తెలియని జీవితానికి, చాలిచాలనంత వరకు ఆధారం-వెలుగు-పరువు-విలువ-వస్త్రాలు అర్జించుటం కోసం బయలుదేరిన శంకరం మెల్లినడకతో వీధిగుమ్మం మెట్లెక్కాడు అంతవరకు పులుకూ-పలుకూలేని శంకరం—"వెళ్ళొస్తా" నంటూ క్రమొక్కి నా వరమియాని పేలుపులాంటి రంధ్రికి - ఆ తరువాత, తల్లికి, చెల్లికిచెప్పి కళకబాసీధిలోకి అడుగెట్టి స్టేషన్ వైపు పురోగమించాడు

మాట్లాడుతూ మమకార హృదయం బాధతో నిండిపోయింది. భారతి కంటకడిపెట్టింది భూమయ్య విరక్తిగా "ఛీ..." అనుకున్నాడు ఎందుకో? ఎవరికీ అర్థమవనకాలేదు.

"తను అన్నమాటలు కొడుకు హృదయాన్ని గాయపర్చివుండవచ్చు పొరుపాన్ని చెప్పించి యిల్లు వదిలేటట్లు చేయగల్గాయి...అయినా ఫర్వాలేదు వాడు యెక్కడికైనా పోయి, బాగా చదువుకొని, గొప్పవాడైనతరువాత వాడంగరుట వాడే కనిపించితీరుతాడు... అప్పుడు తనకెంతో ఆనందంకల్గుతుంది. ఇలా భూమయ్య తను చేసిన తదుపరి: అనగా అనగా ఒక రాజు కృత్యాన్ని గూర్చి సమీక్షించుకున్నాడు. శంకరం బాగోగులకోసం తండ్రిగా తనేం చేసినా లోకం హర్షిస్తుందని భూమయ్య విశ్వాసం...నిజమే కాకచ్చునేమో!!...శంకరంలో రేగిన యీ బీభత్స వాతావరణం యిలాంటి మాన్యని కల్గిస్తుందని యెవరు వూహించారు ?

ఈ సంఘటన యిలా జరిగి దాదాపు అయిదు సంవత్సరాలు నిర్విరామంగా గడచినయి.

ఈ అయిదేళ్ళ కాలంలో ఆ గ్రామ పరిస్థితులన్నీ తారుమారైనయి. శంకరం అలా వెళ్ళిపోయిన పిదప అతని తల్లి దండ్రులు కొంతకాలం బాధపడ్డారు. ముఖ్యంగా అతని తల్లి దురవ్యాధి పీడితురాలైంది. —

ఇప్పుడు శంకరయెక్కడున్నాడో తెలియని స్థితి ఆ వృద్ధ దంపతుల హృదయాన్ని కలవరపెడుతోంది-కొన్నాళ్ళ క్రితం రివాజుగా గడిచేరోజులు, యెదురుతిరిగి - పరబట్టి - కాటువేసినయి భూమయ్య జీవితాన్ని-అర్థంలేని ఆటంపోటులకు మంచి కాస్తా ఒక్కసారిగాచెడిపోట్లు ఆక్రమణ దురదృష్టానికి పొమ్మనడింది. ఒక విషయం ఆ పూరి నంతటినీ విషంలో ముంచేసింది. విషమస్థితులు యేర్పడి వూరు రెండుగా చీలిపోయింది హింసాచరణలు రోజురోజుకీ మితిమీరటం మొదలెట్టినయి. బలంగల ఖాకుందులు - పీడిత ప్రజానీకాన్ని యేదో ఆశతో తమవైపు చెప్పుకుని అడకత్తెరలో పక్కనినొక్కినట్లు నొక్కసాగారు.

ప్రతి చిన్నవిషయం రగ్గగా చేతి కర్రలు మ్రోగేంత పరిస్థితి యేర్పడింది. దొంగతనాలు - దోపిడీలు రేగినయి. ఎవరో దుర్మార్గులు చేస్తున్నారని అనుమానించటం, దెబ్బలాటకు దిగటం - తెల్లవార్లూ - పగలల్లా కొట్టుకోవటం ఇలాజరిగే నిత్యసంఘర్షణలో యెన్నో వ్యక్తిగతాభిప్రాయాలు న్నాయి.

ఇలా గ్రామం రావణాసురుని కాష్ఠంలా తగలడుతున్నా తిరణంలో భూమయ్య తన పరువు - ప్రతిష్ఠనీ, పొలమూ-పుట్టమా ఇష్టం వచ్చినట్లుగా చేరుగా ధ్వంసం చేసుకున్నాడు... ఆ వూళ్ళో యేప్పుడు రెండు పార్టీలలో ఒకదానికి రెండోసారకం నాశనకుడైతాని కేసులు జరిపించాడు. ఎల్లెటూరు పరిస్థితులు ఒక్కొక్కసారి చాలా వుద్ధతంగా చెలరేగుతూ వుంటాయి భూమయ్యకు తెలుసుకుండా, అతను చేసిన పాపాలబద్దలవటంతో కటకటాలకదిగి కితోయబడ్డాడు ఉన్న ఆరెండు యెకరాలూ తమ మాటని దుర్వినియోగం చేసిన అప్పుకీ - సంసారానికీ - పొలానికీ ఖర్చునిమిత్తం నోట్లు మీద తెచ్చిన సొమ్ముకీ - తిన తెలివి తక్కువ పట్టుదలకీ - వుద్రేక పూరితమైన కక్షలికీ - కోర్టు లంచాలకూ - ప్లీడర్ ఫీజులికీ - పోలీసువాళ్ళ ఖర్చులికీ ఆహుతి గావించ బడిది ఇపోను, మిగిలింది ఆ తరతరాలనాటి పెంకుటిల్లు...అంగుళం భూమయ్య భార్య రంగమ్మ యిప్పుడు కన్నకూతుర్ని కన్నుల్లో భద్రపర్చుకుని కాపురం చేస్తోంది

భర్త పైకి వెళ్ళి యెలా లేనన్నా మూడు సంవత్సరాలు దొర్లినయి అసలు భూమయ్యకు వుశిక్ష పడింది ఈ మాట వినేసరికి రంగమ్మ గుండెలు గుభిల్లన్నయి వున్న నగలూ-నట్రా అబద్ధపు సాక్షులకు యిచ్చి ఆ వురి శిక్ష తప్పేలాగు చేసుకొంది. తీరా జైలుశిక్ష మాత్రం ఆరు సంవత్సరాలు పడింది

తల్చుకున్నప్పుడల్లా, ఆ తల్లి కూతుళ్ళకు బాగా బ్రతికిన రోజులు యెంతో గుర్తుకొచ్చి తోచేవి...అవును. గడిచిన రోజులు యెప్పుడూ గుర్తుచేసేవే!!...

ఇంకా యెలా లేదన్నా భూమయ్య రాకటానికి మరి మూడు సంవత్సరాలు పడతాయి...అంతవరకూ, భారతి పెళ్ళికి ఆ ప్రతిపాదించగా

ఒకవైపు భర్తకోసం, మరొకవైపు కూతురు వివాహంకోసం, ఆ రంగమ్మ నిత్యమూ పరితపిస్తూ వుండేది. పూటగడవటం దుర్భరమైతరగా వుంది. దారిద్ర్యంవల్లనే గాక, మనోవ్యాధివల్లగూడా ఆమె నానాటికీ కృశిస్తూ - క్రుంగిపోతోంది. ఈదుర్భరస్థితికతిని పడేపడే గడుపిస్తున్న భారత ఆవేదనల్లోనూ - ఆలోచనల్లోనూ క్రుగ్గిపోతూండేది ఏవో భావాలు వూహాలోకంలో ప్రవేశించి భారతిని యేడిపిస్తూండేవి.

...ఒకరాటి-రాత్రి- పట్నంనుంచి వచ్చి - వెళ్ళిపోయిన రైలులోంచి ఒక యువకుడు దిగి, తన స్వగ్రామానికి యెన్నాళ్ళకో వచ్చినట్లు సంతోషపడుతూ - నడుస్తూ వస్తున్నాడు

వాస్తవంగా ఆ యువకుడు అవూరు విడిచి వెళ్ళి నాల నాల్గేండ్లు కావస్తోంది. చీకటిలో నడిచివస్తున్న పుడికి యెంతో మార్పు అతని కళ్ళకి అగుపిస్తోంది. గత జీవిత చరిత్ర తలుచుకుంటూ వుంటే దుఃఖంతో బాధ వేసింది. ఇప్పుడతను ఒక స్వేచ్ఛా స్వాతంత్రాలు గలవు నిషి. ఒక్కొక్క అడుగుముందుకు వేస్తూ - చీకటిని చీల్చుతూ నడిచి వస్తుంటే, యెన్నడో వదులుకున్న తల్లిదండ్రులు జ్ఞప్తికి రాసాగాయి.

ఇకనుంచి, వాళ్ళను తనవద్దనేవుంచుకోవాలనే కోరిక కల్గింది.

అతను చెరువు గట్టుమీదుగా నడిచి నడిచి వూళ్ళోకి ప్రవేశించాడు.

ఒకప్పుడు ఆవూరి బజారులన్నీ దుమ్ముతో నిండివుండేవి వర్షంకురిస్తే బురదతో రొచ్చురొచ్చుగా వుండేవి. పంచవర్ష ప్రణాళికల పుణ్యమాఅని అలావుండే వీధులన్నీ రోడ్లుగా మారినయి. విద్యుద్దీపకాంతులు పూరంతా అలుముకునిపోతూ ప్రకాశిస్తున్నయి. మునసబుగారి మేడలోనూ-పంచాయితీ బోర్డు ప్రెసిడెంటుగారి డాబాలోనూ-రేడియోలు మ్రోగుతున్నయి దేవాలయం గోపురంమీద ఒక పెద్ద దీపం వెలుగుతోంది. ఆలయ మండపం ఎదురుగావున్న భాగీస్థలంలో ఒక క్రంథాలయం కట్టించారు. దానికిదక్షిణవైపున వున్న మునసబుగారి వామలదొడ్డిని బాగుచేయించి ఒక పార్కు తయారు చేశారు. అందులో ఒక దేశనాయకుని విగ్రహం ప్రతిష్టించవేశారు. క్రంథాలయంలోవున్న రేడియో గ్రామోఫోన్ కార్యక్రమాన్ని ప్రచారంచేస్తోంది ఆ కబుర్లు - విశేషాలు వింటూ గ్రామీణులు కుండపంమీద చతికిలబడివున్నారు. శంకరం - ఆ యువకుడు - యిలా మారిపోయిన తన వూరుని ఆశ్చర్యంగా చూస్తూ, తన యింటి గుమ్మంలోకి అడుగుపెట్టి మెల్లిగా తలుపు తట్టాడు.....భారతి వచ్చి తలుపు తీసింది—ఆశ్చర్యపడింది...వచ్చుటలేక పోయింది...యెదురుగా చూస్తూ.. "అన్నయ్యా"—భారతి అతని ముఖంలోకి చూసింది. శంకరం, అక్కణ్ణుంచి మెల్లిగా వంటింటి గుమ్మంగద్దరకు వెళ్ళి చూశాడు.....'అమ్మా'—అంటూ పిల్చాడు. ఎదురుగా, ఒక చిమ్నీ మండీగంమీద హీనకాంతిని వెదజల్లుతోంది. దాని వెలుతుర్లో అతని తల్లి రంగమ్మ ఒక చినిగిన విస్తరిలో, వుడికీ వుడకని అన్నపు కుతుళ్ళను చిదుపుతూ, యేదో ఆధరువుతో యెంగిలి పడుతోంది. తలంతా ముగ్గుబుట్ట చందాసైంది కాళ్ళూ - చేతులు తోటకూరకాడల్లా పడిలిపోయి వున్నయి. శరీరమంతా కృశించిపోయింది. కళ్ళు లోతుకుపోయినయి. బాధామయ మానసురాలైన రంగమ్మ తన సరితప్త జీవితాన్ని ఒక చినిగిన మతకచీరలో,యెరికో సమో శ్రద్ధగాపు భద్రంగా - భక్తితో దాచుకొంది. నడుట దమ్మిడీఅంత కుంకుమ బొట్టు, పతిభక్తిని నిరూపిస్తూ పెట్టుకొనివుంది.

అలాచూస్తున్న కొద్దీ శంకరం గుండె ద్రవించ సాగింది భారతి స్థితి - ఆకారమూ - అందమూ - కళానిహీనమ్ములై వున్నయి. శంకరం ఒక్కసారి తన సంసారాన్ని తల్చుకున్నాడు... బాట బాట మని కన్నీరు రాలింది. రంగమ్మ - భారతి కూడ కర్లుతుడుచుకుంటున్నారు... కానీ, అంతలోనే మరో పెనుబాధ కలుక్కుమంది. తల్లీ - కొడ

ముగ్గురు వీరులు

"ముంజులూరు"

పూర్వం అవంతీ దేశాన్ని రాజసింహుడు పరిపాలిస్తూండేవాడు. ఆయన పాలనలో ప్రజలు ఎట్టికష్టాలు లేకుండా హాయిగా కాలము గడిపేవారు. వారికి రాజభక్తి, దేశభక్తి మెండు. స్వాతంత్ర్య ప్రియులగుటచే ఒకరితో నొకరు కలహాలు పెంచుకోకుండా వికమత్యముగా ఉండేవారు. అటువంటి రాజ్యంపై దండెత్తిన పరరాజు లందరిని ఒక్కుమ్మడిగా ఎదుర్కొని, వారిని ఓడించి పారద్రోలెడివారు. అవంతీ దేశపు ప్రజల యొక్క ఐకమత్యము, స్వాతంత్ర్య ప్రియత్వము తెలిసిన రాజులెవ్వరును ఆ దేశముపై దండెత్తి వచ్చుటకు సాహసించెడివారు కారు

ఈ సంగతి తెలిసియు విజయవర్మ అవంతిపై రెండుసార్లుదండెత్తివచ్చాడు. కాని, అవంతి పాలిమేర దాటి లోనికి రాలేకపోయాడు విజయవర్మ సైన్యపుష్టము, ధనపుష్టము అమితంగా కల్గినను అవంతిపై దాడిచేసి, స్వాధీనపర్చుకోవాలన్న వాంఛ చంపుకోలేకపోయాడు మీదుమిక్కిలి ఎటులైన అవంతిని స్వాధీనపర్చుకోవాలన్న పట్టుదల మనుషటిన్నా ఎన్నోరెట్లు అగ్గిమయ్యెను.

ఇదిగమనించిన మంత్రి విజయవర్మతో "ప్రభూ! అవంతీ దేశపు ప్రజలు స్వాతంత్ర్యప్రియులు. అందుచేత పరదేశ రాజులపాలనకు సుతరాము ఒప్పుకోరు తమలో తాము కలహాలు పెంచుకొని ఒక్కటి కాకుండా ఉన్నంతకాలము తమదేశపు భద్రతకు పట్టి భయములేదని గ్రహించ కల్గినారు కాబట్టి ఐక్యతత్వంగా ఉన్నారు అవుసరమైనపుడు సైన్యంలో చేరి తమ ప్రాణాలనైనా ధారపోయటానికి పరిసిద్ధులయ్యెదరేగాని పరరాజదాస్యమున కెంతమాత్రము సహింపరు. కాబట్టి మనం యుక్తిగా ఏదైనా మార్గం ఆలోచించి అవంతి స్వాధీనపర్చుకోవాలేగాని బలగంతో దాడిచేసిన ప్రయోజనం లేదు" అని చెప్పాడు.

మంత్రి చెప్పింది యుక్తంగా తోచింది విజయవర్మకు ఈ ఆలోచన ముందుగా తట్టినట్లయితే తనకు అన్ని విధాల శ్రేయస్కరంగా వుండి, అవంతిని చేజిక్కించుకొనగల్గేవాడినని అనుకున్నాడు. ప్రస్తుతానికి ఏమి చెయ్యాలో బోధపడక మంత్రివైపు తిరిగి "ఇక చెయ్యవలసిందేమిటో చెప్పు" అన్నట్లు చూచాడు:

ఆ చూపులకు సమాధానంగా చిరునవ్వు నవ్వి, "అది కూడా ఆలోచించాను ప్రభూ! రెండే రెండు మార్గాలు కనుపిస్తున్నాయి. మొదటిది వారిలో వారికి అంతఃకలహాలు పెట్టాలి ఇక రెండవది — " అంటూ ఒకసారి విజయవర్మ వైపు చూసి సంకోచంతో ఆగాడు:

"ఏం మంత్రి! చెప్పటానికి సంకోచిస్తున్నావే?" అని అడిగాడు విజయవర్మ.

"ఏం లేదు ప్రభూ! నే చెప్పబోయేది మీరు విశ్వసిస్తారో లేదో నన్న భయంతో చెప్పిటానికి భయపడుచున్నాను"

"ఫర్వాలేదు. చెప్పండి! మనకి అనుకూలంగా వుంటేనే చెయ్యొచ్చు! లేకపోతే ఇబ్బంది లేదు" అంటూ అభయమిచ్చాడు విజయవర్మ!

"అవంతిదేశపు సర్వసేనాపతి ప్రతాప్‌సింగుకు కొన్ని విషయాలలో మనము హామీ యిచ్చినట్లయితే అవంతిని మనకు చిక్కేటట్లు తమ పూర్తిగా సహకరిస్తానని రహస్యంగా నాకు రాయబారం పంపాడు"

ఇది వినేటప్పటికి విజయవర్మ ఆలోచనలో పడ్డాడు. నమ్మి తగిన విషయమా కాదాయన్న సందిగ్ధంలో పడ్డాడు ఒకవేళ తనను మోసగించాలన్న భావంతో పన్నినవల కాగుగదా! శత్రు రాజులను పెడదారి పట్టించటానికి కొన్ని కొన్ని మార్గములను అనుసరిస్తారు, అటువంటివే ఏదైనా తనమీద ప్రయోగింపబడుతోందా" అని పరి పరి విధాలుగా ఆలోచనలో పడ్డాడు.

"మీ అభిప్రాయం ఏమిటి?..." అని అడిగాడు మంత్రివైపు తిరిగి.

"వారిలో వారికి అంతఃకలహాలు పెట్టి వాడి కీడు కోరుతున్నట్లు విజయమును మందిని విడిచి వెళ్లగానే ఎదురుదెబ్బ తగిలినట్లు మేరలందు మహారాజుగారిచే నియమించబడ్డారు. ఎవరెక్కడవున్నారో కూడా సరిగా నాకు తెలియదు కాబట్టి మీరాక వారు పసికడిలే లోపటికే మోసం రావచ్చు. మన రహస్యం బయటు పడిపోవ్వు కూడా!" అని చెప్పాడు ప్రతాప్.

ఆలోచనాపూర్వకంగా ముఖం పెట్టి "మరి ఇప్పుడు చెయ్యవలసిందేమిటి?" అని అడిగాడు మంత్రి

"నేను అదే ఆలోచిస్తున్నాను ఏ మార్గం అవలంబిస్తే సులువుగా ఉంటుందో కూడా ఆలోచించాలి" అని అన్నాడు ప్రతాప్

"ప్రభూ! శేనీ విషయంలో ఒక చిన్న సూచన చేస్తాను. తమరు మరోలా భావించకుండా నేను చెప్పటానికి అనుమతిస్తారా?" అని ప్రశ్నించాడు. జయుడు ప్రతాప్‌ను చూచి:

"ఊఁ నిర్భయంగా చెప్పొచ్చు" అని అన్నాడు మంత్రి ప్రతాప్ ఏమీ సమాధానం ఇవ్వకముందే.

"స్వామి! మహారాజు రాజసింహుడు వచ్చే పౌర్ణమినాడు కాళికాలయమున భూజాలు జరిపించుటకై మహారాణివారితోను, యువరాజుగారితోను ఆలయమునకు వెడ్తారు. ఆనాడు సన్యాసులకు, యోగులకు, వైరాగులకు అతిథ్యమిస్తారు. అటువంటి సమయమున అంగరక్షకులు మాత్రమే మహారాజుగారిని అనుసరిస్తారు. వారిలో ముఖ్యముగా మీరును వెళ్లెదరు" అంటూ ప్రతాప్‌వైపు తిరిగి ఆగాడు.

జయుడు చెప్పేది వింటూంటే మహామంత్రి అమితాశ్చర్యంతో మునిగి తేలిపోయాడు. ప్రతాప్ కూడా నిశ్చేష్టుడై గుడ్లప్పగించి వినసాగాడు: ఇంతవరకు జయుడు చెప్పింది, ఇక మందు చెప్పబోయేది కలిసి ఊహించు ప్రతాప్ సంభాషణ కుపక్రమించాడు జయుడు తిరిగి మందిరంలో ప్రవేశించాడు:

"మంత్రిగారు! మీరు నుంచి తరుణంలో వచ్చారు. మా మహామంత్రి సుబుద్ధి యాత్రల కని నాలుగురోజులు క్రితమే మా మహారాజు రాజసింహుని ఉత్తరవు తీసుకొని వెళ్ళాడు. వారు ఇంకా నెలరోజుల వరకు తిరిగిరారు. అందుకని మహారాజు నన్ను వారి స్థానంలో నియమిస్తూ, రాచకార్యాలు చూడమని ఆజ్ఞాపించారు" అని చెప్పుతూ మంత్రి ముఖంలోకి చూశాడు ప్రతాప్

మహామంత్రి రెండుక్షణాలు అనుమానాస్పదంగా తన ప్రక్కనున్న జయుడివైపు కేంద్రీకరించబడ్డాయని గ్రహించాడు ప్రతాప్.

"జయుడు నాకు నమ్మినబంటు. అతనిగూర్చి మీ కెట్టి సంకోచంవలదు. ఎటువంటి రహస్యమైనా మనం వీడి ముందు మాట్లాడుకోవచ్చు. ఒక్క అక్షరంకూడా నీడివల్లనైనవిడాటి బయటకురాదు" అని జయునివైపు నమ్మకం కల్గేట్లుగా చెప్పాడు ప్రతాప్.

"అయితే పరిస్థితులన్నీ అనుకూలిస్తున్నాయన్నమాట. ఇక మేము చెయ్యవలసిం దేమిటో తెలియపరిస్తే అలాగే ఆచరిస్తాము. నీ మరణాలన్నీ మా మహారాజు విజయవర్మ అంగీకరించారు. అవంతి రాజ్యం మాకు స్వాధీనం కాగానే యీ రాజ్యానికి నిన్ను మా ప్రతినిధిగా నియమిస్తామని చెప్పారు" అని అన్నాడు మహామంత్రి

"విజయవర్మ మహారాజుగారి ఉదారతకు నా ధన్యవాదాలను తెలియజెప్పండి. సర్వకాల సర్వావస్థలయందు వారి హితము కోరుతూ, శత్రుబుద్ధుడనై యుండగలననికూడా మనవి చేయండి" అంటూ తన సంతోషాన్ని తెలియజేశాడు ప్రతాప్.

మొదట్లో వీరద్దరి సంభాషణ అయోమయంగా కనుపించింది జయుడికి. కొంతసేపటికి ప్రతాప్ మాట్లాడుచున్నది విజయవర్మ దొక్క మహామంత్రితో అని అర్థం చేసుకోల్గాడు. వారి సంభాషణ దేనికి సంబంధించినదో, దాని పర్యవసానం ఎటువంటిదో కూడా ఊహించుకోల్గాడు. అది తలచుకొనేసరికి శరీరం గగుర్పొడిచింది. మనసు పరిపరివిధాలుగా ఆలోచనల్లో పడింది

"ఎంతో మంది వీరులు తమ అసమాన్యులను రణరంగమందు ధారపోసి కాపాడుకొన్న అవంతి దేశపు స్వాతంత్ర్యమును, యీవాడు ఒక్కవ్యక్తి చేయు కుట్రకు బలిగావింపవలసిందేనా? ప్రత్యక్షంగా యుద్ధభూమిలో తరిమి కొట్టబడి, పరాజయం పొందిన విజయవర్మ అణగారిపోయాడని అవంతి ప్రజలు, సైన్యము, మహారాజు రాజసింహుడు అనుకుంటున్నారే గానీ నివురు కప్పిన నిప్పులా యుండి ఒక్కసారిగా కుట్రచేసే వైపు విజృంభిస్తాడని కలలైనా తలంచటంలేదు. అందుకనే హాయిగా గుండెలపై చెయ్యివేసుకొని నిశ్చింతగా నిద్రిస్తున్నారు. ఆ నిద్ర శాశ్వత నిద్రగా మార్చాలని విజయవర్మ ప్రతాప్‌సింగ్‌తో మంతనాలు సల్పుతున్నాడని ఎవరూహించగలరు. ఈ సమయంలో రాజసింహ మహారాజు దగ్గరకుపోయి యదార్థము చెప్పినను విశ్వసించరు. నేను చెప్పినట్లు చేస్తే ప్రతాప్ ప్రాణాలు బలిగొనకమానడు." అని ఆలోచిస్తున్న జయుడిని ప్రతాప్ పిలుపు కేక వేసేంతవరకు స్పృహారాలేదు: తన ఆలోచనలో వాస్తవ ఏయే విషయాలు మాట్లాడుకున్నారో విడలేక పోయాడు.

"పట్టపగలు నిలబడి నిద్రపోతున్నావా?" అంటూ జయునివైపు తిరిగి నవ్వాడు ప్రతాప్. ఆ మాటకు మంత్రికూడా నవ్వుకున్నాడు:

"ఏమిటా లోచిస్తున్నావు అని అడుగలేదు. అడుగుతే ఏం జవాబు చెప్పాలోకూడా తోచేదికాదు"దనుకున్నాడు జయుడు.

మళ్ళీ ప్రతాప్, మంత్రి మాటల్లో పడ్డారు:

"అన్ని వాక్కులు నీ చేతుల్లో ఉన్నాయి; కాబట్టి ఒక రాత్రివేళగా సైన్యంతో వచ్చి కోటసింహద్వారం పడ్డకు వస్తాము; అప్పుడు ద్వారాలు తెరిపించే ఏర్పాటు చేయి. అకస్మాత్తుగా మేము రావటంవల్ల మా రాక సమయమగుటవల్లను కోటలోని సైనికులు నిద్రబద్ధకంలో కంగారుపడతారేగాని పొరపాటులో ఎదుర్కోలేరు. నే చెప్పిన పద్ధతి బాగుందా" అని అడిగాడు మహామంత్రి ప్రతాప్ వైపు తిరిగి.

"బాగానేవుంది కానిఅదిరుసాహస్థర్యం పనేసరికి తన దగ్గరింపరాలంగా పని చేస్తున్న జయుని అద్భుత మేధాశక్తికి ఆశ్చర్యపోయాడు. సానపెట్టని దేవజ్రం కూడా రాణించదన్నట్లు, జయునికి తనిచ్చిన శిక్షణ ఇస్తే బాగా ప్రకాశించి తనంత వాడు కాగలడను కున్నాడు.

"ఊఁ పర్వాలేదు" అని అన్నాడు ప్రతాప్:

మళ్ళీ జయుడు చెప్పటం మొదలు పెట్టాడు

"కాబట్టి యీ మంత్రిగారు, విజయవర్మ మహారాజుగారు కొద్ది సేపట్లో సన్యాసుల వేషము దాల్చి వచ్చిన సులభముగా రాజకుటుంబమును బంధించి కాళికాలయ అంతర్భాగమందున్న రహస్య ద్వారముగుండా వెళ్లిపోవచ్చును. విజయవర్మ, మంత్రిగారు కొద్ది సేపట్లోనే చతురంగిసాదే వచ్చిన మనము వారికి తగిన విడిది ఏర్పాటు చేయవచ్చును" అని సలహా చెప్పాడు జయుడు.

ఇది విన్న మంత్రి నయనములు సంతోషంతో విప్పారినవి ఎట్టి ప్రమేయ లేకుండా పాధించగల సలహా ఇచ్చినందుకు జయుని అభినందించాడు పనిపూర్తియైన తర్వాత ఉచిత రీతిని సత్కరించేటట్లు మా స్థానని మాటయిచ్చాడు.

"ఆలయ అంతర్భాగమందలి రహస్య ద్వారం సంగతి నీ కెలా తెలుసు?" అని అడిగాడు సంగోపాన్వదంగా ప్రతాప్.

"అంతఃపురంలో సేవకునిగా కొంతకాలం పనిచేసాను. అప్పుడే తెలిసింది. ఆ ద్వారంగుండా వెడితే పాడుపడ్డ కోటదగ్గరకు వెడుతుంది. అక్కడ్డనుకు....."

"ఇక చెప్పనవసరం లేదు" అని అన్నాడు ప్రతాప్ సంతృప్తికరంగా.

"జయుడు చెప్పినప్రకారం ఏర్పాట్లు మీరిద్దరూ బయటకు వెళ్ళండి. ఈ రాత్రికి అతిథిగావుండి తెల్లవారు జామునకే బయలుదేరండి" అని అన్నాడు ప్రతాప్ మంత్రివైపు తిరిగి.

ప్రతాప్ గది ప్రక్కగానే మహామంత్రికికూడా ఒక విశాలమైన గది ఏర్పాటు చేయబడింది. అపురూపమైనవస్తువు బదులుపలకటానికి జయుని ఆ గది దగ్గరనే పడుకోమని చెప్పాడు ప్రతాప్.

జయుడు పడుకున్నాడేగాని నిద్రపట్టలేదు అతని ఆలోచనలన్నీ ప్రతాప్ మీదకే పోయాయి "సర్వసేనాధిపతి ప్రతాప్ లేకున్న అవంతి వీనాడో శత్రువులకు చిక్కేది" యన్న అభిమానంతో అవంతి ప్రజలు ప్రతాప్‌ను ఎంతగానో గౌరవంతో చూస్తున్నారు. ప్రతాప్ స్వతః ధైర్యవంతుడు ప్రజ్ఞాశాలి, బలశాలికూడా. దేశభక్తి, రాజభక్తి రెండుకూడా అతనిలో బాగా కరుడుకట్టుకుపోయాయి. విజయవర్మ ఇంకా కుట్రలు పన్నుతున్నాడని సూచాయగా విన్న రాజసింహమహారాజుగారు అవంతిరాజ్య భవిష్యత్తు మీపై ఆధారపడిందని చెప్పినప్పుడు ఎంతో వినయంగా విజయవర్మను బంధించి మీ ముందు హాజరుపెడతానని వాగ్దానం చేసిన ప్రతాప్‌సింగేనా యింత మారిపోయిం"దని పరి పరి విధాలుగా ఆలోచించాడు జయుడు.

ఇంతలో అతని ఆలోచనలకు అంతరాయం కల్గిస్తూ ప్రతాప్ గదివైపు తలుపులు తెరచిన శబ్దమైంది. తల గుమ్మంవైపు తిప్పాడు. అప్పటికే ఒక నీడ గుమ్మందాటుతున్నట్లు చూసాడు. అనుమానంతో లేచి కిటికీకెక్కి ఎదురుగుండా చూసాడు: మసుపు చీకటిగావున్న గదంతా దీపాలకాంతిలో ప్రకాశిస్తోంది: ఆ గది మధ్యగానున్న ఆసనాలపై ఇద్దరు వ్యక్తులు కూర్చున్నట్లుగా స్పష్టంగా చూడకల్గాడు జయుడు అందులో ఒకతను ప్రతాప్ అతనిముఖం తనకు కనపడేటట్లుగా కూర్చున్నాడు. అతని కెదురుగా ఎవరో కూర్చునియున్నారు. ముఖం ప్రతాపుకేసి యుండుటవల్ల ఎవరో గుర్తించటానికి కూడా వీలులేకపోయింది జయునికి. అతనినీడే తను ఇంతకుముందు చూసానను కున్నాడు. అప్పట్టుగా వాళ్ళ మాటలు వినిపించాయి ఏమి మాట్లాడుచున్నారో యన్న కుతూహలంతో ముందుకువంగి మరింత శ్రద్ధగా వినసాగాడు.

"విజయవర్మ యొక్క మంత్రి ఎక్కడున్నాడు" నూతనవ్యక్తి ప్రతాపును అడిగాడు.

"ఈ ప్రక్కగదిలోనే వారికి బస ఏర్పాటుచేశాను" అంటూ మంత్రి పడుకున్న గదివైపు వ్రేలితో చూపించాడు ప్రతాప్;

"అయితే మనమాటలన్నీ వినిపిస్తాయేమో?"

"ఈపూట నా ఆతిథ్యం స్వీకరించి హాయిగా నిద్రపోతున్నాడు. తెల్లవారేవరకు మేలుకువరాదు"

అది వినేటప్పటికి "ఇందులోకూడా మోసం ఉన్నదా" యని అనుకున్నాడు జయుడు.

"అయితే నే చెప్పినట్లే చేస్తావా? ఇక రంగంలోకి దుముకవచ్చన్న మాటేగా?" అని అన్నాడా వ్యక్తి.

"అనుకున్నట్లు గాకుండా కొద్ది మార్పు జరిగింది. అదివింటే మీరు కూడా మెచ్చుకుంటారను కుంటా."

"ఎందుకలా చేసావ్" అంటూ వినుక్కున్నాడా వ్యక్తి. ఆ మాటల్లో కోపం వ్యక్తమయింది.

"మేము మాట్లాడుకొంటూంటే పొనకంలో పుడకలా మధ్యలో నా సేవకుడు జయుడు అడ్డువచ్చి ఒక చిన్న సూచన చేస్తానన్నాడు. దానికి నేను సమాధానం చెప్పకముందే ఆ మహామంత్రి "నిశ్శేషంలా చెప్పొచ్చన్నాడు" అని అంటూ జయుడు చెప్పినదంతా తు. చ. తప్పక చెప్పాడు ప్రతాప్.

ఆ గదంతా ఒక్కసారిగా నిశ్శబ్దం ఆవరించింది. నిశ్శబ్దాన్ని చీలుస్తూ "జయుడు చాలా అసాధ్యుడు లా కనుపిస్తున్నాడే! వాడు చెప్పినప్రకారం ఏర్పాట్లు చేయించు. ఎందుకైనా మంచిది చాలా జాగ్రత్తగా ఉండు" అంటూ కొంచెం ముందుకు వంగి ప్రతాప్ చెవులో ఏదో చెప్పాడా వ్యక్తి.

"ఇక మనం ప్రక్కనున్న మహామంత్రి గదిలోకి వెడదాంపద. అక్కడే వేషం మారుస్తాను. నేను తిరిగి వచ్చేవరకు అక్కడిని జాగ్రత్తగా కట్టుదిట్టంలో ఉంచాలి" అంటూ లేచి వెనక్కు తిరిగాడావ్యక్తి. అతనిముఖం చూసేటప్పటికి జయుడు అమితాశ్చర్యంతో "మీరు కూడా భాగస్వాములేనా" అని కేకపెట్టాడు. వాళ్ళిద్దరూ బయటకు రాబోతున్నారని గ్రహించి పక్కవైపు పడుకొని, కళ్లు మూసుకొని నిద్ర పోతున్నట్లు అభినయించాడు.

వాళ్ళిద్దరూ బయటకు వచ్చి మహామంత్రియున్న గది తలుపులు తీసికొని లోపలకు వెళ్ళి తలుపులు గడియ పెట్టారు. కిటికీలు కూడా లేకపోవుట వల్ల ఆ గదిలో ఏంచేస్తున్నారో తెలుసుకోటానికి గాని, యుడికి అవకాశం లేకపోయింది కర్తవ్యంతలేక తన పక్కమీద పడుకొని నిద్రపోవటానికి ప్రయత్నించాడు.

(ఇంకావుంది)

తమ తమ నెలవులు

[గత వారం తరువాయి]

వాత ఆలోచిద్దాం." అంటూ చెప్పాడు మనసువిప్పి.

"అయితే యీయిల్లు నేంచెయ్యమంటావ్?"

"అమ్మివేద్దాం..."

"అమ్మటమా! నేనూ - మీనాన్నా బ్రతికివుండగా అలా జరగటానికి వీల్లేదు"

"మరి, తాకట్లూ - అప్పులూ - యెలా తీరుతాయి! చెప్పు..."

"అందుకని తరతరాలనుంచి అంటిపెట్టుకొనివున్న నిన్నేపమైన యింటిని అమ్మమంటావా?"

"మరేంచేయమంటావో చెప్పు..."

"ఏదైనా చేసుకో" యిల్లుమాత్రం అమ్మటానికి వీల్లేదు..."

ఇలా తెల్లవార్లూ - తర్కించుకుంటూ ఆ యింటి విషయంలో, అప్పులు తీర్చే నిమిత్తం సంఘర్షణ పడుతూనే వున్నారు...కాని, విషయ మంతకూ పరిష్కారంకాలేదు.

భళ్ళున తెల్లవారింది. సూర్యుడు పొడిచాడు. శంకరం వచ్చాడని వూళ్ళో పాక్కింది ప్రొద్దు యెక్కుతున్న కొద్దీ - అప్పులవాళ్ళు గుమ్మం తొక్క నారంభించారు...యెక్కువ బాకీదారుడైన రాజయ్య గొరవ చేసుకొని, శంకరాన్ని పల్కరించాడు. కుశల ప్రశ్నల్లోంచి తేలి బాకీ విషయం యెత్తాడు...శంకరానికి ఏమి జవాబివ్వాలో తెలియలేదు. ఊరుకున్నాడు. రాజయ్య మళ్ళా అడుగుతూ - "ఇల్లు అమ్మినా బాకీతీర్చరాదూ!"అన్నాడు రంగమ్మ ఒళ్ళుమండి పోయింది. శంకరంచూస్తూ వుండిపోయాడు. నోరు పెగలటంలేదు...రాజయ్యకు ఆ వాతావరణం నచ్చలేదు. దారినపోయే నలుగుర్ని ప్రోగుచేశాడు. రండాగొండిగా బాకీ తీర్చమని ఒత్తిడిచేయ నారంభించాడు. రంగమ్మ యిల్లు అమ్మటానికి ససేమిరా అంగీకరించటం లేదు.

"ఇన్నాళ్ళబట్టి యీ యింట్లో కాపురం చేసినందుకు యిందులోనే చావాలిగాని, మరో యింటికడప త్రొక్కను..." అంటూ ఆమె నొక్కి పల్కుతోంది. శంకరం అప్పులవాళ్ళ తాకిడికి తట్టుకోలేక అమ్మివేయాలనే దృఢ నిశ్చయంతో వున్నాడు. ఎలానైనా తన రగడను కొండంత చేసి, ఆ పెంకుటింటిని కాజేయ్యాలని, రాజయ్య పన్నాగాలు పన్నసాగాడు. యెత్తుకు పైయెత్తు వేయటం ప్రారంభించాడు...

అప్పటికి పుదుకూరి పది గంటలైంది. శంకరాన్ని, చేరిన వూరివాళ్ళంతా యింటిని నేలంపాటలో పెట్టమని బలవంతం చేస్తున్నారు. రంగమ్మ అలా పట్టుకాదంటోంది. అప్పటి కప్పుడు డబ్బు కావాలని శంకరాన్ని, రాజయ్య నానాహీనమైన మాటలు అంటూ చిత్రవధ చేస్తున్నాడు.

ఇంతలో పాలబండి కూతకూసి వెళ్లిపోయింది. ఆ బండిలో ఒక వ్యక్తి దిగి వచ్చి యీ జనసమూహంలో చేరి-

"ఏమిటిదంతా?" అంటూ ఆరాగా అడిగి, మనుష్యుణ్ని తప్పకుంటూ ముందుకిపోతున్నాడు కొందరు అతని ప్రశ్నకి సరిగా జవాబు చెప్పలేదు మరికొందరు వినుగుదలను చూపారు. కొందరు తెలిసినా, తెలియదన్నారు. ఆ వ్యక్తికి ఆ దుర్దా యెక్కువైయిక యెర్కో అడగక, సరాసరి శంకరవద్దకువెళ్లి, చిరునవ్వునవ్వాడు. శంకరం తెల్లబోతూ - కాస్త కాస్త గుర్తిస్తూ ... "నువ్వు ... నువ్వు ... సుదర్శనం..."లడబడ్డాడు. సుదర్శనం ఆ వ్యక్తి—

"నేనే... అప్పుడే మర్చిపోయావుట్రా"— యెంతో స్నేహ వాత్సల్యంతో అన్నాడు...శంకరానికి, ఇలా సుదర్శనం రావటంతో క్రొత్త బలమేదో వచ్చింది దిగజారి పోతున్న ధైర్యాన్ని పుంజుకున్నాడు...

"ఏమిటీ జనమంతా యింటిముందు" విరరాల్ని అడిగాడు సుదర్శనం తెలీక.

తన ఆందోళనను వ్యక్తపరుస్తూ శంకరం అంతాచెప్పాడు. రంగమ్మ యింటలో చేరుకనువచ్చి, సుదర్శనానికి తనగోడును చెప్పుకుని ఏడ్చింది. రాజయ్య వుద్రేకంతో తన విషయాన్ని తెలుపుకున్నాడు.

సుదర్శనం - వకీలు కాబట్టి చాలా సేపుఆలోచించి, "మీబాకీ ఎంతండీ?" అని అడిగాడు రాజయ్యని.

రాజయ్య కొన్ని కాగితాలు తీసి తన కెంత బాకీ పడివున్నదీ చెప్పాడు.

జనమంతా తెల్లబోయారు.

శంకరం తలవంచుకున్నాడు-ఎంతో అవమానంతో రంగమ్మ ముఖం వాటు చేసుకుంది.

వెంటనే సుదర్శనం తన జేబులోంచి చెక్కుపుస్తకం తీసి, చెక్కొకటి వ్రాసిస్తూ—

"సరిపోయిందా మీబాకీ..."

అన్నాడు రాజయ్య అదిరిపోయాడు జనమంతా ఆశ్చర్యపడ్డారు. సుదర్శనాన్ని జనం మెల్లగా గుర్తించారు. "మన వూళ్ళో వారాలు చెప్పుకునితిన్న కుర్రవాడే! యిలా పెద్ద చదువుచదివి వృద్ధికి వచ్చాడు" — రకరకాలు అనుకున్నారు తరువాత-తరువాత-...

కూలిపోతున్న తన సంసారాన్ని బాగుదిద్ది నిలబెట్టేందుకు రంగమ్మ చేతులు జోడించింది - తరువాత, జరుగుతూ విడిపోయిన తరువాత

సుదర్శనం, తాసెలా యీ లాయరు చదువు చదివినీ, యెలా యెక్కడ ఉద్యోగం చేస్తున్నదీ తెలియచెబుతూ "చూసిపోదామని వచ్చా" నన్నాడు. ఆ వుండటం - వుండటం సుదర్శనం ఒక వారం రోజులపాటు వుండిపోయాడు.

కాలంగాని కాలంలో కోయిల కూత వినిపించినట్లుగా తరుణంగాని తరుణంలో భారతి మనస్సు సుదర్శనం పట్ల లగ్నమైపోయిందనే విషయం శంకరంతో బాటు, రంగమ్మ కూడా గ్రహించింది.

తన వ్యక్తిగత వుద్దేశ్యాన్ని యెరుక పరుద్దామని ఒకనాడు సుదర్శనం, శంకరాన్ని పిల్చి, మనసులోవున్న మాట మందహాసంతో చెప్పాడు.

శంకరం నవ్వి వూరుకోలేదు. తల్లితో చెప్పాడు...ఆమె 'అలాగే నాయనా!'— అని తృప్తిపడింది. రెండు సంవత్సరాలు దాటి మూడో సంవత్సరంకూడా తేలిగ్గా దాటబోతోంది

మళ్ళీ వేసవి వచ్చింది—.

సుదర్శనం కోర్టుకి సెలవు లివ్వటంతో శంకరం దగ్గర కొచ్చాడు. ఒక నెల రోజులపాటు సెలవుపెట్టి స్వగ్రామానికొచ్చాడు. తన పాతకాలపుపెంకుటింటిని శంకరం మేడగా మార్చడానికి శ్రమపడి సఫలీకృతుడయ్యాడు....

ఇలా వుండగా—

ఒకనాటి రాత్రి, బాగా ప్రొద్దోయిన తరువాత ఒక ఆరడుగుల భారీ మనిషి, రైలు దిగి యెక్కాయెక్కాగా నడిచి వచ్చి, ఆ వూరి పోలిమేరలోకి అడుగుపెట్టి ఒక్క గట్టార్పు విడిచాడు ... నెమ్మదిగా గ్రామంలోకి వచ్చాడు... అప్పటికి వూరంతా బాగా సద్దుమణిగింది. విద్యుద్దీపాలు, శ్రీ శ్రీ గేయాల్లాగా వెలుగు బరువుని మోస్తున్నయి. అవ్యక్తి నెమ్మదిగా కొన్ని వీధుల్ని దాటి, ఒక విశాలమైన వీధిమధ్యకొచ్చి ఏ యింటికో సమీపాన వెతుకుతున్నాడు. ఈ అవ్యక్తా న్వేషణలో అతను నిమగ్నుడైవుండటం - ఒక బజారు కుక్క చూసి, క్రొత్తవ్యక్తిని వూరికి పరిచయం చేసేనిమిత్తం, తనసొత్తుంతా పోయినట్లుగా అరవటం మొదలెట్టింది అక్కణ్ణుంచి మరో రెండు గ్రామ సింహాలొచ్చి దాని గొంతుకకు వంత పలక నారంభించినయి. వున్నట్టుండి కుక్కలరుపులు మిక్కుటమైనయి ఆ కలభాతో, పుక్కపోతికి ఆయుబయట చల్లగాలిపీల్చుతూ పడుకున్న గ్రామస్తులు నిద్రలేచారు. చుట్టూచూశారు ఒక దీపస్తంభంవద్దభాగా పెరిగిన గడ్డంతో-మాసినబట్టలతో-అచ్చంగా జైలునుంచి విడుదలచేయబడిన మూడోతరగతిఖైదీలాగా వున్నాడు చేరువలో కుక్కలు చేరి అతణ్ణి యెటూకదలనివ్వకుండా చేస్తూ - అరుస్తున్నయి. అతను తప్పించుకోలేక, నిస్సహాయ స్థితిలోవున్నట్టు తలవంచుకుని నిలబడివున్నాడు చూసిన జనం "దొంగి-దొంగ"అని అరిచారు. సుదర్శనం-శంకరం వుళిక్కిపడి లేచి, రంగమ్మగార్ని, భారతిని నిద్రలేపారు. జాగ్రత్తి అనిచెప్పి, శంకరం, సుదర్శనం వీధితలుపు తీసుకొని బజారులో కొచ్చారు జనం వైపుకి నడిచారు.

అప్పటికే కొంతమంది, ఆ వ్యక్తి నిముచ్చి - గుచ్చి ప్రశ్నలు వేస్తూ, వ్యక్తి గతమైన వివరాలడుగుతున్నారు. ఆ వ్యక్తి ముఖం చూపకుండా, చేతులడ్డం పెట్టుకొని తుల్లి-తుల్లి యేడుస్తున్నాడు.

అతనలా ధ్యానవదనంతో యేడవటానికి యెంతో వైద్యకారణం వుండి తీరుతుంది. తనవల్ల తీరని నష్టం తన సంసారానికి జరిగిందనే బాధ అతణ్ణి క్రుంగతీస్తోంది.

చేతులారా తనకాపురాన్ని ధ్వంసం చేసుకున్నానే అనే పశ్చాత్తాపం అతణ్ణి నరనరాల్లోకి వ్యాపించి పోల్చెత్తిస్తోంది. తనమూలంగానే తన పడవుకల వంశం - పేరు ప్రతిష్ఠలు మంటగలిసినై అని వ్యాకులత చెందసాగాడు...తన ముఖం యెవరికి చూపించ క్షమించరనే భావం అతనిలో గాఢంగా పాతుకుపోయింది. తోటి మానవసమాజానికి తానెంతో దూరమైనట్లు కించపడసాగాడు...ఒక్కోసారి తన తప్పుకి పశ్చాత్తాపాగ్ని లో భస్మమై బుద్ధి వచ్చేటట్లు చేస్తయి... యీ నగ్నసత్యం అతని లో బాగా యేర్పడింది. తానీ సంఘంలో యెంతగానో జీర్ణగతుల్లనుకుని నిరాశ చెందాడు...తాను చేసిన తప్పులు తప్పులనే భావన యేనాడైతే మనస్సులో కలుగుతుందో వాటికి క్షమాపణకూడా ఆ మనస్సులోనే వుంది...ప్రత్యేకంగా భగవంతుడంటూ నమ్మి వాడి పాదాల మీదపడి, కన్నీళ్ళతో అభిషేకం చేసి, యేడుస్తూ క్షమించమని కోరటం యెంతో తెలివితక్కువతనం.

అతని కిప్పుడు తను చేసిన కృత్యాలు తెలిసినచ్చినై, అవి రెండింతగా తన జీవితానికి గొడ్డలిపెట్టు అయినయ్యో అర్థమైనయి. తాళాలుడవల్ల తన సంసారం తూలా చిన్నాభిన్నమైందో గమనించాడు. బుద్ధివచ్చింది తప్పల్ల మాలిన సంపాదన తేలికుండా తేలకుండా తేలుతుంది. దొంగతనమైతే బ్రతకాలనుకున్నాడో యిప్పుడు వాళ్ళను చూసే భాగ్యం కల్గింది. తానో అదిరిపాటు

(మిగతా 7 వ పేజీలో)

బాలల గేయ కథ

సుబుద్ధి

శ్రీ యం. ప్రభాకర్,

వైపులూ! వినరండి!
బాలలూ! వినిపాండి!!
కల్లకపటములేని
బొల్లయ్య కథ మీకు
చల్లగా చెబుతాను -
-"అనగనగ ఒక వూరు
'సిరిపల్లె' అనిపేరు
శ్రీమంతులున్నారు
నిరు పేదలున్నారు
సకల సంపద గలది
ఆ పల్లెటూరు...
సిరికల్ల దొరనొద్ద
బొల్లయ్య పాలేరు
వయసు దిరిగినవాని
చేవజారనివాడు
మేడ-మిద్దెగాడు
అతనిల్లు పూరిల్లు
భార్య పిల్లలతోడ
కాపురమ్మాడుతూ
పైసతో తృప్తిపడి
ఊరడల్లేవాడు ...
పేరుజుక్క గనిలేచి
కామందు పనికెళ్ళి
ప్రొద్దుకుంటేదాకా
చెమటోడ్చి పనిజేసి
నొక్కుతూ - జోగుతూ
గుడిసె కొస్తుంటాడు...
ఒకరోజు బొల్లయ్య
ఇంటి కొస్తున్నాడు
పాలిమేర దాపులో
కోనేటి గట్టుపై
చిన్ని మూటకటుంది
కళ్ళు కగుపించింది
ఆతురతతో నతడు
మూటవిప్పాడవట
నిరుపేద హృదయమ్ము
ఉప్పొంగి పోయింది.
సంచినిండా వెండి
రూకలే గన్నాడు
బొల్లయ్య కీడియంత
కల్లగా దోచింది ...

నిల్లి కాపుకబు

విజయవాడ, మే 20

తమ కిలాపోల సంస్థలో నూతన కథనాలు మ్యూజియాన్ని చూడటానికి ప్రజలు విశేషంగా వస్తున్నారు.

శ్రీ వ్యూహేంద్ర గ్రామాలు, శ్రీయుత పాలాన్వయ తీగాల్లి (అనంతపురం) రు. 60/-లు.

శ్రీ కృష్ణమూర్తి, శ్రీ సుతి మాలిలగాడ్లు (పైకిలాలా) రు. 11/-లు.

శ్రీ బాలాయ రావుగారు, శ్రీ రామ కుమారిగారు (గుడివాడ తోటలా పోస్టుగారు) రు. 20/-లు.

రేడియో

సోమవారం, మే 25

విజయవాడ

ఉదయం: 6-30 సుప్రభాతం; 6.35 వాద్యసంగీతం; 6-40 భక్తిరంజని; 7-0 తెలుగు వార్తలు; 7-15 జి. యస్. బాబు: పాటలు; 7-45 లలిత శిక్షణ; 8.0 ఆం. వార్తలు 8-15 హిందీ వార్తలు; మధ్యాహ్నం: 12-30 సంగీతం రాగిణి, కేరళంలో రాగిణి [గ్రా. రి]; 1.0 కార్మికులకు; 1-30 లలితగీతాలు; 1-50 తెలుగు వార్తలు; సాయంత్రం: 6-0 స్థానిక ప్రసారములు; 6-5 ప్రాంతీయ వార్తలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తెలుగు వార్తలు; 7-15 గ్రామస్థులకు; 7-30 విశ్వవిద్యాలయాలకు: ఇటీవలే ఉన్నత సాంకేతిక శాస్త్రాభివృద్ధి, జాతీయ ప్రయోగశాల కేంద్రాలు ప్రసంగము (హైదరాబాద్ ఎమండి రిలే); 7-45 సంగీతం (హైదరాబాద్ ఎమండి రిలే); 9.0 ఆం. వార్తలు; 9-15 లలిత సంగీతం [గ్రా. రి]; 9-30 కూచిపూడి సంగీత రూపకాలు మండి పాటలు [గ్రా. రి]; 9-45 స్వామి: యోగి శాస్త్రి ప్రసంగం సంపాదకులు: కె. లక్ష్మీ నరసిం, నారాయణరెడ్డి, వి. శ్రీనివాస్ (స్వీయసమీక్ష పఠనం), బుద్ధుడు మహాత్ముడు ప్రసంగం అయ్యదేవర కాళేశ్వరరావు: ఆంధ్రప్రదేశ్ ఆకాశవాణి (హైదరాబాద్ ఎమండి రిలే); 10-30 కబుర్లు.

హైదరాబాద్

ఉదయం: 6-30 సుప్రభాతం; మధ్యాహ్నం: 12-30 వి. సరస్వతి: వీణ; 2-10 టి. ఎస్. రాఘవన్; 2-20 శాస్త్రీయ సంగీతం [గ్రా. రి]; సాయంత్రం: 6-0 స్థానిక ప్రసారములు; 6-15 గ్రామస్థులకు; 7-0 తెలుగు వార్తలు; 7-15 గ్రామస్థులకు; 7-30 విశ్వవిద్యాలయాలకు: టి. ఎస్. రాఘవన్; 9-30 జి. ఎస్. బాబు: సాంగీత; 11-30 కబుర్లు.

తమ తమ నెలవులు

(గత తేదీతరవాయి)

మునిసి. నిధిలోను తమ్మా కడకు పట్టాభిషేకం ఒక మనిషిగా మార్చింది. అతడికాస్తా, కాస్త తేగుకుంటూ, తలెత్తుకోబోయాడు...

ఇంతలో శంకరం, ధైర్యం చేసి, మూగిన మనుష్యుల్ని అవతలగా వుండమని చెబుతూ, ఎదురుగా వెళ్ళి- "తప్పు చేసి, పైగా గొంగళి పురుగుల మేసుకుపోతోందా?"

అంటూ, అతని ముఖానికి అడ్డంగా వున్న చేతుల్ని బలవంతంగా తీసేశాడు, మరో సంగతి చూడ్డానికి... శంకరం కళ్ళు వెనక్కి...

ఆ క్రొత్తవ్యక్తి గుండెలో కుడుపు కమ్ముకుపోయి బొగ్గులిందు...

"నాన్నా!... యేమిటీ రాబటం? యీ నిల్చుటం యేమిటి?... నాన్నా!..."

శంకరం కిరుపు తగుక్కుపోయింది. భూమాయ తిన్నగా కొడుకుతనం చూడలేక చూస్తూ - పాలిపోయిన వెనాలకు కదిలిస్తూ - యేదో అవరోయి ఆపేశ పిలుపులే - కేవలం కన్నీరు మాత్రమే కారుస్తూ వుండిపోయాడు. గుమిగూడిన జనం మెల్లిగా - రకరకాలుగా అనుకుంటూ యెవరికేమిలో - వెళ్ళిపోయారు. అంతే... ఆ నాటి ప్రగతి - గాధ - ద్వాంతిలో భక్తి రాశి, రంగమ్మ మనస్సులకరింతలతో క్రొద్ది పుత్తాపాంతో తేలుకుంది.

ఆ సంవత్సరం - కేరంగి చిట్లో ఆ పేదకి కెల్ల మేయిరదబడింది మామిడి తోరణాలు గుమ్మాన్ని అలంకరించినయి. కేరంటాళ్ళు పసుపు కుంకుమలతో ఆ మేడకి కెళ్ళిన వుట్టి పడేట్టు వచ్చింది. పారాలి పాదాలతో సుదర్శనం- రిభాలీలు పెళ్ళి వారికి - పూర్ణాభిషేకాళ్ళకి కనుబిందోనాన్నారు....

భూమాయ్యకి [illegible] అప్పగిస్తుంతుంటు."— అని, ఆ సంగతి కొనియాడింది —

ఇలా ఆంచి కాలం, ఆ మేడకట్లు కదిలి వచ్చి—

ఉపాధ్యాయ సంఘ కార్యాలయాల స్థాపన

ఒంగోలు, మే 20

ఒంగోలు తాలూకా ప్రాథమికోపాధ్యాయ సంఘ కార్యాలయం, గుంటూరు జిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘం కార్యాలయం తూర్పుపాలెం (ఒంగోలు తాలూకా)లో ఏర్పాటు చేయబడ్డాయి.

మధ్యలో 8 కేలమంది పైచిలుకు రైల్వే కార్మికులు సమ్మె చేస్తున్నట్లు వార్త

తెలంగాణా

గ్రామసీమల్లో భూస్వాముల దౌర్జన్యకాండ

నివారించవలసిందిగా హోం మంత్రికి గ్రామీణుల విజ్ఞప్తి

హైదరాబాద్, మే 22

తెలంగాణా ప్రాంతంలో గ్రామసీమలలో భూస్వాములు పోలీసుల మద్దతుతో ప్రజలపై సాగిస్తున్న దౌర్జన్యాలు హృదయ విదారకంగా వుంటున్నవి.

మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా ముదిమెన్న గ్రామప్రజలు స్థానిక భూస్వాముల చేస్తున్న దౌర్జన్యాలను వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ కార్మికశాఖ మాత్యులు శ్రీ నాంపల్లి నరసింగరావుగారికి 18 వ తేదీన ఒక మెమొరాండాన్ని అందచేశారు.

అందులో యిలావుంది:

మేము మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తి తాలూకా, ముదిమెన్న గ్రామ కాపురస్తులము. ముదిమెన్న గ్రామ భూస్వాములలో ఒకరైన శ్రీకృష్ణారెడ్డిగారు, గ్రామ పంచాయితీ బోర్డు అధ్యక్షులుగా కూడా వున్నారు. వీరి వద్దగల తుపాకి ఉన్నది. వీరుగాక శ్రీపతి యాదవరెడ్డి, రాఘవరెడ్డి గారలిద్దరు కూడా తుపాకులున్నవి. వీరింతా లేవుతికు అధికారాలను గ్రామవినియోగం చేస్తూ తుపాకులతో ప్రజలను భయపెడుతూ గ్రామప్రజల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తు, చట్టవిరుద్ధమైన సర్వేలు సాగిస్తున్నారు. యింటిలో కొన్ని ముఖ్యమైన వాటిని ఉదహరించుతున్నాము.

1. గ్రామంలోఉన్న కొల్లల నుంచి ప్రతి సంవత్సరం రు. 1100/- లు వసూలు చేస్తున్నారు. ఆ డబ్బు కాగా, గుంపుకు ఒక మేక చొప్పున వసూలు చేసుకొంటున్నారు. ఇదిగాక, రిజర్వు అడవిలో కట్టెలు తాము తమ అనుకూలురు కొట్టుకొని ఉపయోగించుకొంటున్నారు.

2. మీ గ్రామంలో ఆ బ్రాహ్మణ సమస్థానం గ్రామంలో ప్రభుత్వ భూములో కొన్నిచోట్ల మీ స్వంత భూములో కూడా కాటి వసున్నది. వీరు తమ అధికారాన్ని దుర్వినియోగం చేసి, ప్రభుత్వ భూములో ఉన్న కాటి చెట్లను కొట్టించి వాడుకున్నారు తమ అనుకూలురతో కొట్టించివేయించారు. కేవలం ప్రభుత్వ భూములో మిగిలిపోయిన చెట్లు చాలా స్వల్పం. దీని ఫలితంగా ఒక వైపున ప్రభుత్వానికి నష్టం కలిగి, గ్రామస్థులు తమ ఇండ్లకు కాలిన కాటాకు, కాటి కట్టెలు యీ భూస్వాములవైన ఆధారపడవలసి వస్తున్నది.

3. గ్రామంలో ఒక సూర్యులు భవనం, ఒక ఆసుపత్రి భవనం కట్టబడినవి ఈ భవనాలు కట్టేందుకనికంట్రాక్టర్లుగూడా వీరే. భవనాలు, ఇటుక, సున్నంతో కట్టేందవలసి యుండగా ఇటుక మన్నుతో కట్టించి, కొంత డబ్బును అక్రమంగా మిగిలించుకున్నారు. ఈ విధంగా రెండు భవనాల మీద కాజేసిన డబ్బు, రు. 2000 ఉండవచ్చు. ఇంతేగాక, శ్రీపతి గోపాలరెడ్డిగారు టీచరుగా ఉండటం వలన వారు తక్కిన టీచర్లందరికీ యిండ్లలోనే భోజన వసతులు చేసి, స్కూలుకు తమ పిల్లలు, తమ అనుకూలురుగా ఉండే వారి పిల్లలకే ఉపయోగపడుతున్నారు.

4. ఆసుపత్రి భవనంకొరకు, కొల్లసామాన్ను, కిటికీ రాళ్ళు మొదలు అనుకున్నవి కొలుదారుల నుండి ఎకరాల భూమిని ప్రభుత్వం పంజారు చేయగా వీరు 4 ఎకరాల భూమిని అక్రమంచి, ఆసుపత్రి భవనం క్రింద ఉంచారు. ఇరవై ఒకటి రెండు సంవత్సరాలు అయినప్పటికీ యీ భూమిపై ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించబడలేదు. కాగా, భూమిగిస్తు కూడా వసూలు చేయబడుతున్నది.

5. గ్రామంలో లావుపీ భూమి చాలా వున్నది. దీనిలో కొంత నీరూ, నీరికి అనుకూలంగా ఉండే పెద్ద పట్టాదారులు సంపాదించి స్వంతం కోసం ఉపయోగించుకు లున్నారు. కొంత భూమిని, వీరికి అనుకూలంగా వున్న (ఇది పరకేభూమి ఉన్న) రైతుకు ఇచ్చుకోడానికి ప్రోత్సహించి దున్నించారు. పేదలు సాగుచేస్తున్న భూమిపై ప్రతి సంవత్సరం లంచాలు వసూలు చేస్తున్నారు. యీ సంవత్సరం పట్టాలు చేయిస్తానని సాగు దారులనుంచి రు 1900/- లు వసూలు చేసుకొని, దానిలో వెంటనే రు 800 లు వసూలు చేసుకున్నారు. వసూలు చేయబడిన వారిలో కొందరు చెప్పినవి.

శ్రీయుతులు బగుయపల్లి నారాయణ, దామీయల బాలయ్య, బగుయపల్లి ఎల్లయ్య [illegible]

6. ఈ గ్రామంలో అన్నిటికన్న తీవ్రమైన సమస్య పాలేర్ల సమస్య. పైపైన్నందాన్ల సుమారు 40 మంది పాలేర్లకు యజమానులుగా ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి నెలకు 5 మానికల జొన్నలు, 5 మానికల పల్లు మాత్రమే యిస్తున్నారు. ఈ ధాన్యం 10 కోజుల భోజనానికి కూడా సరిపోదు. వీరిని చూచి చిన్న పిల్లలు కూడా ఇదే విధంగా ఇస్తున్నారు. పాలేర్లంతా కలసి యీ సంవత్సరం చిట్టుప్రక్కల గ్రామాల రైతులతో పాటు నెలకు 10 మానికల పల్లు, 10 మానికల జొన్నలు ఇవ్వవని కోరినారు. వీరిని వారు విరాటించి వెళ్ళకపోతే తక్కువ జీతాలకయితే పనిలో వుంచుకుంటామని, లేకుంటే అవసరం లేదని పాలేర్లందరినీ తొలగించివేశారు. ఈ విధంగా కూలీలపై అధికంగా ఒత్తిడి తెచ్చి లాంగదీసుకొని వెళ్ళకపోతే వారిని పనికి రాకుండా చేస్తారు. ప్రజాప్రతినిధులు ఈ విషయంలో జోక్యం కలిగించుకొని పాలేర్లకు యజమానులంగా ఉన్నారు. వీరికి ఒక్కొక్కరికి నెలకు 5 మానికల జొన్నలు, 5 మానికల పల్లు మాత్రమే యిస్తున్నారు. ఈ ధాన్యం 10 కోజుల భోజనానికి కూడా సరిపోదు. వీరిని చూచి చిన్న పిల్లలు కూడా ఇదే విధంగా ఇస్తున్నారు. పాలేర్లంతా కలసి యీ సంవత్సరం చిట్టుప్రక్కల గ్రామాల రైతులతో పాటు నెలకు 10 మానికల పల్లు, 10 మానికల జొన్నలు ఇవ్వవని కోరినారు. వీరిని వారు విరాటించి వెళ్ళకపోతే తక్కువ జీతాలకయితే పనిలో వుంచుకుంటామని, లేకుంటే అవసరం లేదని పాలేర్లందరినీ తొలగించివేశారు. ఈ విధంగా కూలీలపై అధికంగా ఒత్తిడి తెచ్చి లాంగదీసుకొని వెళ్ళకపోతే వారిని పనికి రాకుండా చేస్తారు. ప్రజాప్రతినిధులు ఈ విషయంలో జోక్యం కలిగించుకొని పాలేర్లకు యజమానులంగా ఉన్నారు.

7. శ్రీ ఉప్పాల రాములు, తన కొరకు యిటుక కాల్చినందుకుగాను కృష్ణారెడ్డికి లంచం ఇవ్వవలసి వచ్చింది. లంచ మివ్వడానికి డబ్బులేక బంగారు ఉంగరాన్ని తనఖాపెట్టి డబ్బు తెచ్చియిచ్చారు. ఇప్పుడు డబ్బు వాపసు యిచ్చినప్పటికీ కుదువపెట్టుకున్న ఉంగరాన్ని ఇవ్వకుండా పోలీసు తో చెప్పి ఉంగరాన్ని ఇవ్వకుండా చేశారు.

8. ఇప్పుడే చేరిన వాస్తవాలు- జట్టి కృష్ణారెడ్డి బ్రదర్సు, శ్రీయుత రాంరెడ్డి గారి కుమారు 70 మోపుల కల్ల గడ్డి వామును యీ నెల 16 వ తేదీ రాత్రి ఆకుపై ఇంటిదగ్గర లేని సమయంలో మాచి తగులబెట్టారు. కొద్దిలో ఇళ్ళు తగులపడిపోయే ప్రమాదం తప్పింది.

ఈ రకమైన పరిస్థితుల్లో గ్రామ ప్రజలు అల్లాడిపోతూ జీవించడం దుస్తరంగా ఉన్నది. ఈ భూస్వాములు తమకున్న సంపదను, అధికారాన్ని- ప్రజలను మాత్రమే కాక, ప్రభుత్వ ధనాన్నికూడా దోచుకోడానికి-దుర్వినియోగం చేస్తున్నారు.

ఆ తత్వాలు ఈ దౌర్జన్యాలు నివారణకు గాను పెంటనే క్రింద చెప్పిన చర్యలను తీసుకోవలసిందిగా మెమొరాండంలో కోరారు.

1. వీరి దగ్గరనున్న తుపాకులైసెన్సులను రద్దుచేసి తుపాకులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

2. పాలేర్ల, వ్యవసాయ కూలీల న్యాయమైన కోర్కెలను విచారించి, వారికి న్యాయమైన జీతాన్ని, కూలీని ఇవ్వాలి.

3. మీరు తీసుకున్న లంచాలను, అక్రమతనుళ్ళను నివారణచేసి వీరిపై కేసులను నడిపించాలి.

పెరిగిపోతున్న ధరలను అరికట్టి, చౌకడిపోలు పెట్టాలి

నందిగామ తాలూకా వ్యవసాయ కార్మిక మహాసభ తీర్మానం

నందిగామ, మే 20

నానాటికి పెరిగిపోతున్న ధాన్యపు ధరలను అరికట్టి, గ్రామీణ గ్రామీణ చౌకడిపోలు పెట్టడం తప్పనిసరి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ నందిగామ తాలూకా వ్యవసాయ కార్మికమహాసభలో తీర్మానించారు.

తాలూకాలో పలు ప్రాంతాలనుండి మొత్తం 60 మంది ప్రతినిధులు మహాసభకు హాజరయ్యారు.

"ఈ తాలూకా పెట్టు ప్రాంతము అగుటచేత అతివృష్టి, అనావృష్టిల్లో యీ సంవత్సరం పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మొదట విత్తనాలయితుకు వీలులేకుండా అతివృష్టి వల్ల పొలాలు పురుకలు వేశాయి. విత్తనాలు వుండి విత్తనం వేసిన పొలాలు పంటకు వచ్చే సమయానికి అనావృష్టివల్ల దెబ్బతిన్నాయి. ఫలితంగా వర్షాధారపు పైరు తొంగం కట్టనుండి పస్థితిలో వుంచుకుంటూ వారి కుటుంబాలకు సరిపోను ధాన్యాన్ని కూడా పండించలేక పోయారు. ఇక పెద్దపెద్ద భూస్వాములు ముందు ముందు యింకా ధరలు పెరుగుతవనే ఆశతో ధాన్యాన్ని అమ్మకుండా నిలువచేస్తున్నారు. ఫలితంగా రూపాయి జేతపుచ్చుక తిరిగినా ధాన్యం దొరుకుటలేదు. పైపెచ్చు రోజు రోజుకు విపరీతంగా ధరలు పెరిగిపోతున్నాయి. పేదప్రజలు చేయుటకుపనులు లేక తిండానికి తిండిగింజలు లేక కుటుంబాలకు కుటుంబాలు అల్లాడిపోతున్నాయి. కావున వెంటనే ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు పనులు కల్పిస్తూ, పూర్తిగా ఆహార ధాన్యాలను అమ్మి ఇవ్వవలసిందిగా" ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఫారెస్టు బంజర్లను ప్రభుత్వం వీరికు కాకుండా శాశ్వతంగా పట్టాలివ్వాలని కోరారు.

ప్రదేశ్ ప్రభుత్వం జప్తుచేస్తలను వెంచినందుకు, రాష్ట్ర యస్. జి. పి. సంఘ కార్యదర్శిని ఉద్యోగం నుండి బర్తరఫ్ చేసినందుకు నిరసన తెలిపారు. 'ఆంధ్రప్రభ' యజమాని గోయెంకా నిరంకుశత్వానికి బలిఅయిన శ్రీ కేశవ్ కుటుంబానికి సానుభూతి తెలియజేశారు.

సూచన కార్యవర్గం

నూతన సంవత్సరానికి యీ క్రింది వారితో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ గోపాలపిచ్చాలు, ఉపాధ్యక్షులు: శ్రీ బల్లు ఏసోపు, ప్రధాన కార్యదర్శి: శ్రీ భర్మదాసు వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి: శ్రీ షేక్ సాల్యే సాహెబ్, కోశాధికారి శ్రీ ఉప్పల నీతారామాంజనేయులు, పత్రికా సభ్యులు.

ఈ కమిటీ సంవత్సరంలో బహిరంగ సభ జరిగింది. సభకు గుమాయు 500 మంది ప్రజలు హాజరయ్యారు.

తాలూకా వ్యవసాయ కార్మికసంఘం నూతన అధ్యక్షుడు శ్రీ గోపాల పిచ్చాలు గారు అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ ధర్మదాసు వెంకటేశ్వరరావు గారు ప్రతినిధులసమావేశంచేసిన తీర్మానాలను వివరించారు. తిరువాత జిల్లా సంఘంఅధ్యక్షుడు శ్రీకంజిరామారావు, కార్యదర్శి శ్రీ బి. యస్. ఆర్. శాస్త్రి, నందిగామ నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు గారు మాట్లాడారు.

శ్రీ కంజి రామారావుగారు మాట్లాడుతూ పేద ప్రజానీకం కలసికట్టుగా వ్యవహరించక పోతే తమ హక్కులను సాధించుకోలేరు. చాలా దుర్భరమవుతాయి. నాలుగు సంవత్సరాల నాడు అనే ధీర్లో బంజర్లు పేలకు పంచాలనే తీర్మానం వ్యాపయినప్పటికీ ప్రభుత్వం దాన్ని అమలు జరుపుటకు నిరాకరిస్తున్నది. మొదట కుటుంబానికి 2½ ఎకరాలు పంచాలని నిర్ణయించింది. కాగా తాలూకాలలోనే అది సరిగా లేదని గుర్తుచేసింది. పైగా చెట్టూ పుట్టా తీసి సేద్యానికి అనుకూలంగా అయారు చేసుకున్న పొలాన్ని రాడికమ్ వాళ్ళకు పంచాలని నిర్ణయించిందని తెలియజేశారు. తరువాత శ్రీ శాస్త్రిగారు కార్మిక సంఘాలు, వాటి ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

మిమ్మట శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకోర్కెలను తీర్చలేక పోయిందని, పేదప్రజల సమస్యలవాటి అయిన భూసంస్కరణల విషయంలో నిర్లక్ష్యం అయిందని తెలియజేశారు.

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం పేద ప్రజల కోర్కెలను ఎలా తీర్చుతున్నదో నిదర్శనంగా వివరించారు.

తరువాత శ్రీ కోటూరు పున్నయ్య భాగవతారుగారు "అస్పృశ్యత తీర్చండి" అను హరికథ వినిపించారు.

గురుగింజ కాల్వను రిపేరు చేయాలి

పూర్ణపాడు, మే 20

కృష్ణాజిల్లా వెంకటగిరి తాలూకా పూర్ణపాడులో యిటీవల శ్రీ వి. వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగిన సభలో ఏర్పడింది. సభలో జిల్లా కైతు సంఘం కార్యవర్గ సభ్యులు శ్రీ యస్. వి. క్రిష్ణయ్య, జిల్లా వ్యవసాయ కార్మికసంఘ సభ్యులు శ్రీ యస్. యానాదయ్య, తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వీరం రాఘవాచారిగారలు పాల్గొనినట్లు ఆంధ్రప్రభుత్వం అనావృష్టి నివారణకు ఖండిస్తూ మాట్లాడారు.

అయితే గ్రామాల ప్రజలు ఉపయోగపడే గురుగింజ కాలువను వెంటనే రిపేరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు.

ఆంధ్రరాష్ట్ర ఆటల పోటీలు

కీ. శే. అవుకు రామిరెడ్డి స్మారకార్థం

కొల్లిపర, మే 20

కొల్లిపర బోర్డు హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం తొమ్మిదవవార్షికోత్సవ సందర్భమున వారి తాత, బ్యాట్‌మింటన్ ఆటలలో పోటీలు ఈ నెల 28, 29, 30 తేదీలలో కొల్లిపరలో జరుగుతుంది. కాగా పోటీలలో పాల్గొనదలచినవారు తమ టీములను రిజిస్టరు చేసుకుని కనీసం మే 25 వ తేదీలోగా పంపించాలి. వివరములకు శ్రీ మాలెపాటి నాగేశ్వరరావు, కార్యదర్శి, పూర్వవిద్యార్థి సంఘము కొల్లిపర, పెనాలి తాలూకా కాకు వ్రాసి తెలుసుకోవాలి.

ప్రవేశ రుసుము:

బాలీబాల్	6	3-0-0
,,	2	1-8-0
బ్యాట్‌మింటన్	6	3-0-0
,,	2	1-8-0

శ్రీ లాజ్జింగ్ చూపబడును.

తెలంగాణా పంచాయితీ ఎన్నికలు:

కమ్యూనిస్టు అభ్యర్థుల విజయాలు

పాల్వంచ, మే 21

ఖమ్మంజిల్లా పాల్వంచ తాలూకా గుండెపుడి పంచాయితీ ఎన్నికలు మే 17 వ తేదీనాడు కాంగ్రెసు అధికారిక పక్షాల తేడాలో పోటీ లేకుండా కాంగ్రెసుకు 6 సీట్లు వచ్చినవి. ఒక రిజర్వు సీటుకు శ్రీ ఈసం బుచ్చన్న (కమ్యూనిస్టు) పోటీ లేకుండా ఎన్నికైనారు. ఒక సీటు కమ్యూనిస్టులు బలపరచిన స్వతంత్ర అభ్యర్థి శ్రీ మొయిరు బుచ్చన్నగారు పోటీ లేకుండా ఎన్నికైనారు.

మిగిలిన మూడు స్థానాలకు కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీకు ముఖామఖి పోటీ జరిగింది. 3 స్థానాలలో కాంగ్రెసు డిపోయింది.

పోటీచేసిన వారికి వచ్చిన మరియు ఓట్లు (1) మమ్మాయి సులేమాన్ కమ్యూనిస్టు (193) కిందట్ల నాగభూషణం కాంగ్రెసు (131). శ్రీ చిరంజెట్టి వెంకటరంగయ్య కమ్యూనిస్టు (205) శ్రీ కొండ్ల రామయ్య కాంగ్రెసు (80), శ్రీ పుచ్చకాయల వెంకయ్య, కమ్యూనిస్టు (200) శ్రీ ముత్తయ్య కాంగ్రెసు (70).

రాజీనామాడులో

ఇదిగాక గుండెపుడికి 7 మైళ్ళ దూరంలోవున్న పాల్వంచ తాలూకా రాజీనామాడులో కమ్యూనిస్టుపార్టీ బలపరచిన స్వతంత్ర అభ్యర్థి ఒకరు పోటీ లేకుండా ఎన్నికైనారు. మిగిలిన నాల్గు స్థానాలకు కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలకు ముఖామఖి పోటీ జరిగింది. నాల్గు సీట్లలో కూడా కాంగ్రెసు డిపాజిట్లు కోల్పోయింది. ఆ గ్రామ పోలీసు పటేలు తన ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి క్రొత్తగా కాంగ్రెసులో చేరి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తే డిపాజిట్టు కూడా తెచ్చుకోలేకపోయాడు.

కొండూరు, పుమ్మెడ గ్రామాల్లో

నిజామాబాద్ జిల్లా ఆర్మూరు తాలూకా కొండూరు, పుమ్మెడ గ్రామాల్లో స్థానిక పటేలు, పట్వారీల కోడ్డాయితో కమ్యూనిస్టు అభ్యర్థులకు సీట్లు యివ్వకుండా భూస్వాములు ప్రజలపై అనేక కుట్రలు, దౌర్జన్యాలు జరిపారు. ముఖ్యంగా కొండూరు గ్రామంలో వారి పనులకు పనులకు పిలవమని, పనులుసూగాని మన స్థలాలు గాని భూములోకి రానివ్వరని అనేక విధాల బెదిరించారు. కొంతి నుండికి కల్లుతాగించి గూండాలుగా తయారు చేసి రైతులపై దాడులు చేయించారు. వీరి రైతులు తీసుకున్న బాకీలు తిరిగి చెల్లించవలసిందిగా యీ గూండాలను పంపి తీవ్రతరం చేశారు. ఇళ్ళ వద్ద అన్నము వండుకోనివ్వకుండా ఇంట్లో ఆడవాళ్ళను కూడా బాధ పెట్టారు. పనులు నిలిపివేసి గ్రామాలు వదిలివేయించారు. ఈ అన్యాయాలను అధికారులదృష్టికి తెచ్చి రక్షణకోరగా అధికారులు నిర్లక్ష్యం చేశారు. మొత్తం 5 సీట్లను 3 సీట్లలో కమ్యూనిస్టు అభ్యర్థులనే బలపర్చి గెలిపించారు.

పుమ్మెడలో మొత్తం 6 సీట్లలో 4 సీట్లలో కమ్యూనిస్టు అభ్యర్థులను గెలిపించారు.

మెట్టుపల్లిలో

ఈ నెల 19 వ తేదీన వరంగల్ జిల్లా పర్వతగిరి తాలూకా, మెట్టుపల్లి గ్రామ పంచాయితీ ఎన్నికలు పోలింగు జరిగింది.

మొత్తము 6 సీట్లలో 4 గ్రామ అభ్యుదయ సంఘానికి, ఒకటి కాంగ్రెసుకు, ఒకటి కమ్యూనిస్టుకు స్వతంత్రఅభ్యర్థి ఎన్నికైనారు.

ఇందులో ఇద్దరు కమ్యూనిస్టు అభ్యర్థులు గ్రామాభ్యుదయసంఘం తరఫున ఎన్నికైనారు.

లేఖలు

పెళ్ళి చేయలేదని ఉద్యోగం నుండి తీసివేత

అయ్యా,

నేను దక్షిణాలాకా పెంపకాల గ్రామ స్పెషల్ బోర్డు స్కూలులో మొదటగా మూడున్నర సంవత్సరముల నుండి స్త్రీపని పనిచేస్తూ వున్నాను. నేను ప్రతిరోజు స్కూలు చిమ్ముట, నీళ్లు చల్లుట, ప్రతివారం గోడలతో సహా స్కూలు అలుకుట మొదలగు స్కూలు పని లన్నియు సక్రమంగా చేయుచున్నాను.

మాస్టారు మోడ్రాక్టరు శ్రీకంటి కంటి సాంబశివరావుగారు ప్రతి రోజు నాచేత వారి ఇంటిపనులన్నియు చేయించుకొనుట కర్వపాధారణపైయున్నది. అంతేగాక ఒకరోజు పన్నెండవ పీరియడులో కొన్ని కోయవలసి నదిగా కోరినాడు. నాకు అదేరోజు పేరేపని వున్నందున పెళ్ళలేదు పోయారు. దాంతో హెడ్ మాస్టారు నాకు కోపంవచ్చి స్త్రీపనులు చేయకుండా తీసివేసినారు. నేను సక్రమంగా పనిచేయుచున్నాను తీసివేసి స్కూలులో పనిలేదు ఇకపై ఉద్యోగము నేను ఆ పేద పర్యాయములు ఈ మోడ్రాక్టరుగారి నిమిత్తంపై వచ్చినవి పిల్లా స్పెషల్ విద్యార్థులగారి కోరికపై, పరిశీలి పర్యాటి బస్సెక్టరుగారికి అర్జీలు పెట్టుకొనియున్నాను. ఇంత రకము ఎట్టివారణగాని, ఉద్యోగము తీసివేయుడలేదు.

కావున ప్రభుత్వం వారు పైనటనే విచారించి హెడ్ మాస్టరు మీద తగు చర్య తీసుకుంటూ నా ఉద్యోగమును నాకు ఇప్పించవలసిగా కోరుచున్నాను.

ఇట్లు,
బోర్గా సోమన్న (నిజాం),
పెనుగొండ, 18-5-50.

చింతపండు ధర

మొన్నటివరకూ పీకే ముప్పైనూట అర్మున చింతపండు ఇప్పుడు పీకే రు 1-8-0 అమ్ముచున్నది. చింతపండు అత్యావసర అవసర వస్తువులలో ఒకటి. పని చింతపండు మొగుటచే ప్రజలు బాధపడుచున్నారు. చింతపండు మామూలు ధరకు ప్రజలకు అమ్మేటట్లు ప్రభుత్వంవారు నెంటనే వ్యవస్థీకరణలో కలుపవలసిందిగా కోరుచున్నాను.

నిమ్మల శివానందం, పీరవాసరం.

సుఖ్ము స్థాపితము 1920 బెల్లి
దేహపాడు, చర్మ సుఖవ్యాధులకు గ్యారంటీచికిత్స కేట్లాగుడుచికిత్సలు
BEDDY'S ADP
రెడ్డి అండ్ కో. లిమిటెడ్
గోల్కొండ (హైదరాబాదు)

For AMIE Exams Recognised By Govt as Equivalent to B.E. Degree Consult
C.E. COLLEGE MASULIPATAM

శూలహారిణి
పరిణామ శూలలకు లేక కడుపు నొప్పులకు ప్రసిద్ధిగాంచిన దివ్యౌషధము. పైత్యాధిక్యసంచార రోగము నుంచి యున్నవారు, ఎంత పోదాత్మ్యు సేవించియున్నవారు, ఏ వయసులో యున్నవారు ఆపరేషన్ లేకనే బాగుచేయబడును.
15 రోజుల మందు ఖరీదు రు 2/- ముందుగా రు 5/- అడ్వాన్సు పంపవలెను.
ఆయుర్వేద వైద్యశాల,
హెడ్ ఆఫీసు: నెల్లూరు.
బ్రాంచి: 177, గోవిందప్ప నాయక్ వీధి, మద్రాసు—1
స్టాకిస్టులు: జ్యోతి మెడికల్ హాల్, గవర్నరుపేట, విజయవాడ. గుడివాడ హనుమంతరావు, తెనాలి. పద్మనాభ మెడికల్ స్టోర్ - గుంటూరు,

బొంగలు, అడవిమృగములవారినుండి మిమ్ము మీరు రక్షించుకొనండి
No licence needed
American model REVOLVER
పిక్నిక్, ప్రయాణము, ప్రమాదము సమయములలో యీ 6 షుళ్ళ ఆటోమాటిక్ రివాల్వర్ మీకుండుట క్షేమకరము. నిర్భయులు కాగలరు. ఇది ఇతరులకు కూడా తెలియకుండా లభించును. ఫిరంగుల్ వద్దు, మీకు కావలసిన మందుగుండు ప్రమాణములనుండి మిమ్ము కాపాడును.
ధర: రు 777 రు 88 రు 99
రు. 8 50 10 00 15/-
25 గుళ్ళు ఉచితం. అదనముగా 25 గుళ్ళు రు. 1-50, 100 గుళ్ళు రు 5/-, 200 రు 8/- పోస్టేజి 2/- రుసుము ఆర్డరు తోడనే పంపవలెను. పోస్టు ఆఫీసు వారు పి. పి. కి వస్తారు. అందుబాటులేదు. పైకి అడ్వాన్సులేక.
AMERICAN AGENCY (V)
Post Box N. 4060 Bombay - 7

"ప్రసూతి - శిశుపోషణ"
(పసుంబ నియంత్రణపై క్రొత్త అధ్యాయం)
పరిష్కృత చతుర్థ ముద్రణ
రచయిత: డాక్టర్ గొముడ్డాజు అప్పారావు, యం. డి., L. R. C. P. & S. (Edin) L. M.. (Dub)
వెల: రు. 4/- పోస్టేజి అదనం
ఈ గ్రంథముపై కొందరు ప్రముఖుల అభిప్రాయాలు
"....ఇందలి విషయాలు ప్రశస్తమైనవి. ఈ లక్షణాలాత్మ గ్రంథ రాజాన్ని ప్రతి గ్రంథాలయం చదువనిసరిగా సమకూర్చవలెను."
— యస్. వి. ఏ. పట్టాభి రామారావు (ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి)
"....ఆస్ట్రేలియతో నల్ల, మం